17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 29 ఏప్రిల్ 2024 | పేజీలు 12

# సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం

## వైసిపి అరాచక పాలనను తరిమికొడదాం : జేసి అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:**
సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం.. వైసిపి అరాచక పాలన తరిమికొడదాం అంటూ పట్టణంలోని జూటూరు కాలనీలో ఆదివారం జేసి అస్మిత్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. అష్మిత్ రెడ్డి తోపాటు తాడిపత్రి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కదిరి శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రంగనాథ్ రెడ్డి కలసి పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ లో భాగంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు సహాయం, మహాశక్తి పథకం క్రింద ప్రతి ఒక్క మహిళకు 18 నుండి 59 సంవత్సరాల వరకు సంవత్సరానికి 15వేలు రూపాయలు , యువతకు నిరుద్యోగ భృతి క్రింద ప్రతి నెల 3వేలు రూపాయలు, అందిస్తామని అలాగే 20 లక్షల ఉద్యోగాలు

మిగతా 2లో



# జన జాతర తాడిపత్రి!!

ఈ ఎన్నికలు భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు

జనసంద్రమైన తాడిపత్రి...

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని తాడిపత్రి నియోజకవర్గంలో ఆదివారం ప్రారంభించారు. తాడిపత్రి పట్టణ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల సిద్ధం కార్యక్రమంలో జన జాతరగా ప్రజలు హాజరయ్యారు.

## చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ ఆగిపోతాయి

## 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి బాబు

## తాడిపత్రి సిద్ధం సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**
కనుచూపుమేర ప్రజల నినాదాలతో సిద్ధం సభ హోరెత్తింది. ఈ సందర్భంగా ఆయనకు జన నీరాజనం పలికారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సిద్ధం సభకు ప్రజలు పోటెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సాదాసీదా ఎన్నికలు కాదని మన రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని కుటుంబానికి మేలు చేసిన వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబుకు ఓటు వేస్తే ప్రస్తుతం అందుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు పూర్తిగా ఆగిపోతాయని తెలియజేశారు. రానున్న ఎన్నికలకు మీరంతా సిద్ధమేనా సిద్ధమేనా అంటూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

మిగతా 4లో



# చీకటి రాజ్యం నుంచి వెలుగులోకి రావాలి

## సురేంద్రకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

## కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి అలిమినేని సురేంద్ర బాబు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** చీకటినుండి రాష్ట్ర ప్రజలు వెలుగులోకి రావాలని అందుకోసం వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకు, సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ని ఎన్నుకోవాలని కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి అలిమినేని సురేందర్ బాబు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం ఆపిలేపల్లి నుండి ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సురేంధర్ బాబు రోడ్ షో కార్యక్రమం జానంపల్లి, బసాపురం,అల్లాపురం మాయదారులపల్లి, గ్రామాలలో కొనసాగింది. వందలాది మంది తెలుగుదేశం కార్యకర్తలు అలిమినేని సురేందర్ బాబుకు తెలుగుదేశం నాయకులకి సాధార స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అలిమినేని సురేంద్రబాబు మాట్లాడుతూ ఇలాంటి చీకటిరాష్ట్రం

మిగతా 3లో



# తాడిపత్రి ఆరోపణలా..? మనోడబ్బా.. అదనపు బాధ్యతలిచ్చేయ్!

తాడిపత్రి రక్షణ శాఖలో వింత పోకడ..

ఓ సిఐ అండదండలతో హద్దులు దాటుతున్న జమేదారు

- కొన్నేళ్లుగా ఒకే చోట తిష్ట అడ్డమైన పనులు
- ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తున్న వైనం
- ఈసీ నిబంధనల ఉల్లంఘనపై సొంత శాఖలోనే గుసగుసలు




**తాడిపత్రి రూరల్, మేజర్ న్యూస్ :**
ఆ శాఖ ఎంతో ఉన్నతమైనది. అన్ని వర్గాల ప్రజల మాన, ప్రాణ, ఆర్థిక వనరులను సంరక్షించడంలో చాలా కీలకం. అందులో పని చేసే అధికారులకు సిబ్బందికి ప్రజలు ఎంతో గౌరవిస్తారు. అంతటి శాఖలో ఒకరిద్దరి కారణంగా మొత్తం శాఖకే చెడ్డ పేరు వచ్చి పడుతుందని అదే శాఖలోని నిజాయితీ ఉద్యోగులు మథనపడుతున్నారు. మచ్చుకు ఒకరు అలాంటి సిబ్బందిని పరిశీలిస్తే ఏ స్థాయిలో వెనకేసుకొస్తున్నారో అంతు పట్టకుండా ఉంది.

మిగతా 3లో



# తోపుదుర్తిలో ఎమ్మెల్యే సోదరుడు అర్ధరాత్రి దౌర్జన్య కాండ

02

- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజారెడ్డి దౌర్జన్యం
- గ్రామంలో ఎస్సీలు, బోయలపై దాడులు
- టీడీపీలో చేరారన్న అక్కసుతో దాడి.. తిరగబడ్డ గ్రామస్థులు
- అర్ధరాత్రి పోలీసులకు చెబితే.. తెల్లవారుజామున ఇద్దరు పోలీసులు రాక
- ఫోన్ లో ఎస్పీకి ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి పరిటాల సునీత
- రాజశేఖర్ రెడ్డిని జిల్లా బహిష్కరణ చేయాలని డిమాండ్
- వరుస దాడులపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు

**రాప్తాడు, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజశేఖర్ రెడ్డి దౌర్జన్య కాండకు హద్దే లేకుండా పోయింది. రామగిరి మండలం మాదాపురం ఎంపీటీసీపై దాడికి తెగబడిన గంటల వ్యవధిలోనే మరోసారి దౌర్జన్యకాండ సృష్టించారు. తన స్వగ్రామం తోపుదుర్తిలో ఎస్సీలు, బోయలు టీడీపీలో చేరారన్న అక్కసుతో అర్ధరాత్రి వారి ఇళ్ల పై

# పేదరికం నిర్మూలన కోసమే సూపర్ సిక్స్ పథకాలు

08

## జోరుగా పలు గ్రామాలలో కందికుంట ఎన్నికల ప్రచారం



# జనసేనలోకి విశ్రాంత ఏఎస్పీ రజాక్

**పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు, అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్..**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలకు ఆకర్షితుడై విశ్రాంత ఏఎస్పి రజాక్ జనసేన పార్టీలోకి చేరారు. ఆదివారం స్థానిక రామ్ నగర్ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ రజాక్ కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు వరుణ్ మాట్లాడుతూ... జనసేన పార్టీలో మైనార్టీలకు సముచిత స్థానం ఉంటుందని పేర్కొన్నారు. విశ్రాంత ఏఎస్పి రజాక్ జనసేన పార్టీలో చేరడం శుభపరిణామం అని వరుణ్ పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా రజాక్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, ఎంసీ.బాలన్న (అడ్వకేట్), జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు అవుకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శులు లాల్ స్వామి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్, కాసిం, నాయకులు రహీం భాష, హీద్దూ, నజీమ్, హరి, వంశీ, విజయ్ రాయల్, ప్రసాద్, గోవర్ధన్, నౌషాద్, వంశి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన కురుబ బిల్లే శివబాల



**అనంతపురం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఇది విధానాలు నచ్చక టీడీపీ సీనియర్ నాయకురాలు కురుబ బిల్లే శివబాల ఆదివారం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కురుబ బిల్లే శివబాల తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా, కురుబ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్, మంత్రాలయం నియోజకవర్గం అబ్జర్వర్ గా పనిచేశానని.. అయితే తెలుగుదేశం పార్టీ ఇది విధానాలు నచ్చక తనతో పాటు పలువురు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి మాలకొండ శంకర్ నారాయణ, వైసీపీ బీసీ సెల్ రాయలసీమ కోఆర్డినేటర్ బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. ఈ సందర్భంగా కురువ బిల్లే శివబాల మాట్లాడుతూ.. కురబల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాధ్యమని, గత ఐదేళ్లలో గురువులకు ఇచ్చిన సంక్షేమ అభివృద్ధి పథకాలే అందుకు నిదర్శనం అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని ప్రజలు చేస్తున్న మేలును గుర్తించే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. మరోసారి 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ కురబులను ఏకతాటిపై తెచ్చి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశాలకు నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీలో చేరిన వారు రాష్ట్ర కురువ సంఘం యూత్ అధ్యక్షులు బిల్లే లింగ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గవ్వల లోకనాథ్, జిల్లా కురుబ యూత్ వింగ్ నాయకులు బిల్లే గోపి అరుణ్ తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## లేపాక్షి - చిలమత్తూరులో
# మహమ్మద్ ఇక్బాల్ విస్తృత ప్రచారం.



**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి చిలమత్తూరు మండలాల కేంద్రంలో నిర్వహించిన యన్ డి ఏ కూటమి అభ్యర్థుల ప్రచార వేదికల్లో టిడిపి నాయకులు రిటైర్డ్ ఐజి ,షేక్ మహమ్మద్ ఇక్బాల్ ఆదివారం విస్తృత ప్రచారం చేసారు. ఈ సంధర్భంగా షేక్ మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణని, హిందూపురం పార్లమెంటు కూటమి అభ్యర్థి బి కే పార్థసారథిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అదే విధంగా ముస్లిం మైనార్టీ సోదరీ సోదరీమణులకు చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవాలని అప్పుడే మన ముస్లిం మైనార్టీల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విడుదల చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మాజీ మునిసిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్, మండల కన్వీనర్ జయప్ప, నాయకులు మారుతీ ప్రసాద్, ఆనంద్ కుమార్ ,షేక్షావలి, లేపాక్షి, చిలమత్తూరు ముస్లిం మైనార్టీ పెద్దలు, మహిళలు,టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయానికి టిడిపి అర్బన్ నియోజకవర్గ పరిశీలకులు లక్ష్మీనారాయణ రాక

**జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, ముఖ్య నేతలు జన సైనికులతో సమావేశం...**

**రెండు పార్టీల సమన్వయం పై చర్చ...**

**దగ్గుపాటి వెంకటప్రసాద్ విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి...**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం జనసేన పార్టీ కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ అర్బన్ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు విచ్చేశారు. ఆదివారం జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జనసేన ముఖ్య నాయకులు, జన సైనికుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. జనసేన ముఖ్య నాయకులు, జన సైనికులు స్థానికంగా ఎదురవుతున్న సమన్వయ లోపాలను పరిశీలకులు లక్ష్మి నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. జనసేన టిడిపి మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా తాను చర్యలు తీసుకుంటానని.. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సూచనల మేరకు అందరూ సమన్వయంతో పనిచేసి అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో దగ్గుపాటి వెంకట ప్రసాద్ విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ మాట్లాడుతూ... జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలే తమకు శిరోధార్యమన్నారు. జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ విజయంలో జనసేన పాత్ర గణనీయంగా ఉంటుందని టి సి వరుణ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, ఎంసీ.బాలన్న (అడ్వకేట్), జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు అవుకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శులు లాల్ స్వామి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్, కాసిం, నాయకులు రహీం భాష, హీద్దూ, నజీమ్, హరి, వంశీ, విజయ్ రాయల్, ప్రసాద్, గోవర్ధన్, నౌషాద్, వంశి తదితరులు పాల్గొన్నారు.



జనసేన నాయకులతో సమావేశమైన టిడిపి అర్బన్ నియోజకవర్గం పరిశీలకులు లక్ష్మీనారాయణ

## తోపుదుర్తిలో ఎమ్మెల్యే సోదరుడు
# అర్ధరాత్రి దౌర్జన్య కాండ

▸▸ మొదటి పేజీ తరువాయి

దాడికి తెగబడ్డాడు. తోపుదుర్తి గ్రామంలో బోయ లింగమయ్య అనే టీడీపీ నాయకుని ఇంటికి వెళ్లి బెదిరిస్తూ దాడికి ప్రయత్నించగా వారి బంధువులు అడ్డుకొని ప్రతిఘటించారు. గన్ మెన్లు, 30మంది అనుచరులతో వచ్చి కులం పేరుతో దుర్భాషలాడుతూ, చంపుతామని బెదిరిస్తూ దాడికి ప్రయత్నించారు. జరుగుతున్న సంఘటను ఒక వ్యక్తి సెల్ ఫోన్ లో రికార్డ్ చేస్తుండగా.. వారిపై కూడా దాడి చేసి మొబైల్స్ లాక్కెళ్లారు. రాజారెడ్డి ఆదేశాలతో మరోసారి టీడీపీ నాయకుడు ఉరుముల వన్నూరప్ప ఇంటికి 30మంది అనుచరులు వెళ్లారు. వన్నూరప్పను అతని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఇంటికి లాక్కొని వెళ్లారు. ఎమ్మెల్యే అనుచరుడు కుమార్ రెడ్డి ఉరుముల వన్నూరప్ప పై దాడి చేసి రాజారెడ్డి కాళ్ళు పట్టుకుని క్షమించమని వేడుకోవాలని బెదిరించాడు. చివరికి అతని తల్లి రాజారెడ్డి కాళ్ళమీద పడి వేడుకోగా వదిలేసారు. అదే సమయంలో సీఐ, ఎస్ఐలకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా.. ఎస్ఐ సిఎం డ్యూటీ లో ఉన్నానని తెలిపారు. సీఐ ఫోన్ తీయకపోవడం అనుమానాలకు తావిచ్చింది. తెల్లవారుజామున 2గంటలకు ఇద్దరు కానిస్టేబుళ్లు అక్కడికి చేరుకుని ఏం జరిగిందని తీరిగ్గా ఆరా తీశారు.

### రాజారెడ్డిని జిల్లా బహిష్కరణ చేయాలి.. మాజీ మంత్రి పరిటాల సునీత

ఈ సంఘటనపై మాజీ మంత్రి పరిటాల సునీత వెంకటాపురంలో తీవ్రంగా స్పందించారు. విషయం తెలిసిన వెంటనే ఎస్పీకి ఫోన్ లో ఫిర్యాదు చేశారు. దాడి జరుగుతుందని సీఐ, ఎస్ఐలకు సమాచారం ఇచ్చినా ఎందుకు స్పందించలేదన్నారు. గతంలో కూడా తోపుదుర్తిలో బెదిరింపులకు పాల్పడుతున్నారని, దాడులు జరిగాయని ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న రాజశేఖర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన గన్ మెన్ లతో ఇలా దాడులు చేసి బెదిరిస్తుంటే.. ఎన్నికలు ఎలా సజావుగా జరుగుతాయన్నారు. పైగా తమకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. ప్రతిరోజు 2వందల మందికి పైగా వైసీపీ నుంచి టీడీపీలో చేరుతున్నారని.. దీనిని జీర్ణించుకోలేక దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు చేతనైతే మీ పార్టీ నాయకులకు సర్ది చెప్పి పార్టీలో ఉండేలా చేసుకోవాలి కానీ ఇలా దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. దాడులు చేస్తుంటే పోలీసులు సరైన సమయంలో స్పందించలేదని.. ఇప్పటికే దీనిపై ఎస్పీకి ఫిర్యాదు చేశామని, మరోవైపు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని సునీత అన్నారు. రాజారెడ్డి లాంటి వ్యక్తులు ఎన్నికల సమయంలో జిల్లాలో ఉండకూడదని ఆయన్ని జిల్లా బహిష్కరణ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వ్యాసాపురం వైకాపా శ్రేణులు

**పార్టీ కండువాతో కాంగ్రెస్ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామానికి చెందిన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి వారిని పార్టీ కండువా వేసి కాంగ్రెస్ లోకి ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలు నచ్చి పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. గ్రామానికి చెందిన గోవిందప్ప, మల్లప్ప, వన్నూరు స్వామి , తిప్పన్న, హనుమంతప్ప, గంగిరెడ్డి, ఎర్రి స్వామి, సురేష్, రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఇండియా కూటమి పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని వై. మధుసూదన్ రెడ్డి వారికి భరోసా కల్పించారు. ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఆయన తరపున ప్రచార కార్యక్రమాన్ని చేపడతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తనయుడు వై. అవినాష్ రెడ్డి మండలంలోని నెరమెట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఇండియా కూటమిని ఆశీర్వదించాలని, హస్తం గుర్తుకు తమ ఓటు వేసి వై . మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వై. అవినాష్ రెడ్డి కోరారు.

# సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం

▸▸ మొదటి పేజీ తరువాయి



యువతకు, తల్లికి వంద నం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డకు సంవత్స రానికి 15వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం అంటూ పథకాలను వివరిస్తూ పర్యటించారు. ప్రజా సమస్యల పరిష్కారం కావాలన్నా, ప్రజలు సంతోషంగా ఉండాలన్న, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, జెసి అనుచరులు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎల్కేపి ఆధ్వర్యంలో ఉచిత నాట్య సంగీత నాటక శిక్షణ తరగతులు

**- లలిత కళా పరిషత్ కార్యదర్శి లాయర్ పద్మజ**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం లలిత కళా పరిషత్ సౌజన్యంతో నాట్య సంగీత నాటక రంగాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎల్కేపి కార్యదర్శి లాయర్ పద్మజ తెలిపారు. ఒకటో తేదీ నుండి తరగతులు ప్రారంభమవుతాయని ఆసక్తి గల పిల్లలు లలిత కళాపరిషత్తుకు విచ్చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు కార్యదర్శి 8121171108, అధ్యక్షులు 9390944502 నంబర్లను సంప్రదించాలని సూచించారు.



# చీకటి రాజ్యం నుంచి వెలుగులోకి రావాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

దేశంలో ఎక్కడాలేదని మనరాష్ట్రంలో మాత్రమే చీకటిరాజ్యం జగన్మోహన్ రెడ్డి పాలనలోనే సాధ్యమైందని మే13నుంచి వెలుగుబాట పట్టడానికి అవకాశం వచ్చిందని, వాలంటీర్లకుకూడా పదివేలు జీతాలు ఇస్తారని చంద్రబాబు నాయుడు ప్రకటించారని, రాష్ట్రంలో కేవలం 60 వేలమంది వాలేంటర్లుమాత్రమే రాజీనామా చేశారని గుర్తు చేశారు.తనుగెలిచక అందరికి అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజలకష్టాలను కళ్ళారా చూస్తున్నానని, ఈ నియోజకవర్గ అభివృద్ధి చేయడానికి చంద్రబాబుకాళ్ళు పట్టుకునైనా తీసుకువస్తా, ఎపిఐఐసి భూమిలో మౌళిక వసతులు కల్పించి ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి ఉద్యోగ,ఉపాధి కల్పిస్తాం, కుందుర్పి బ్రాంచ్ కేనాల్ పూర్తి చేసి సాగునీరు అందించి రైతులను ఆదుకుంటాం.. పవన్ కళ్యాణ్ కూటమికి ఆద్యుడని,తనుకూడా రాష్ట్ర అభివృద్ధికి ముందగుడు వేశారని, రాష్ట్రానికి రాజధాని, అప్పుల భారం నుంచి బయటకు పడాలనే ఎన్‌డిఏతో జతకట్టాము. గ్రామానికి అవసరమైన విద్యుత్ సబ్ స్టేషన్ అధికారంలోకి వచ్చిన తరువాత, ఏర్పాటుకుచర్యలు చేపడతామని, ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. మే 13న జరిగే ఎన్నికలో ప్రతి ఒక్కరుసైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలనిలి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కుందుర్పి మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన వైసీపీ ఎంపీటీసీ కవిత



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** వైసీపీకి చెందిన ఎంపీటీసీ కవిత ఆదివారం నాడు అలివినేని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఎర్రగుంటలో నిర్వహించిన రోడ్ షోలో ఎన్డీఏ పార్టీల కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అలిని సురేందర్ బాబు ఆదివారం ఎర్రగుంట లో జరిగిన రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీకి చెందిన ఎర్రగుంట ఎంపీటీసీ కవిత తెలుగుదేశం పార్టీలో చేరారు ఆమెకు అలిమీనేనిసురేందర్ బాబు పసుపుకండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ధనుంజయ, మాజీ జడ్పిటిసి మల్లికార్జున, టిడిపి నాయకులు, ఆనంద్, బచ్చాలప్ప, రంగప్ప మాజీ తాజా, ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల వివరణ

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు వారి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు గుంతకల్లు పట్టణం 28 వార్డులో "డోర్ టు డోర్" కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా వారు వార్డులోని ప్రతి ఇంటికి వెళ్ళి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి మన రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రగతి కోసం, అభివృద్ధి సంక్షేమం కోసం నారా చంద్రబాబు నాయుడుని సీఎంగా గుంతకల్ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాంని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు టీడీపీ, బీజేపీ, జనసేన సీనియర్ నాయకులు, వార్డ్ ఇంచార్జీలు, బిఎస్ శ్రీధర్, ట్యాంకర్ బెస్త శివశంకర్, ఫజులు, నిలకంట్ట, రాము గ్రూప్, కౌన్సిలర్లు, ఎక్స్ కౌన్సిలర్లు, మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆరోపణలా..? మనోడబ్బా.. అదనపు బాధ్యతలిచ్చేయ్ !

▸▸ మొదటి పేజీ తరువాయి

**జిల్లాలోని తాడిపత్రి ప్రాంతంలో..**

ప్రజలకు రక్షణగా నిలవాల్సిన పోలీస్ శాఖలో వింత పోకడ నడుస్తున్నది. అవునండి మీరు విన్నది నిజమే.. తాడిపత్రి ప్రాంతంలో ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ అత్యంత అవినీతి ఆరోపణల వ్యవహారం ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో "నేటి దినపత్రిక సూర్య" వరుస కథనాలు ప్రచురించింది. అయినప్పటికీ ఉన్నతంగా ఏదో దుష్ట శక్తి వారిని వెనకేసుకొస్తూ ఉండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా అక్కడి పోలీస్ శాఖలో వ్యవహారం తయారైందని సమాచారం. ఎన్నికల అధికారి కళ్ళు కప్పి ఒకే చోట ఏళ్ల తరబడి సాధారణంగా ఏ శాఖలో నైనా అధికారులు మూడు లేదా ఐదు ఏళ్లకు మించి ఒకే చోట ఉండకూడదన్న నిబంధన ఉంది. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ఈ ప్రాంతంలోని ఇద్దరు పోలీసు అధికారులు ఆరోపణలు ఎదుర్కొన్న తర్వాత వారిపై చర్యలు తీసుకోకపోగా ఆరోపణలా? అదనంగా అబ్బా "బాధ్యతలు ఇచ్చే అన్నట్లుగా ఏ ఉన్నతాధికారి ఏ పాలకుడు ఆదేశించాడో కానీ అనుకున్నట్లుగానే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరికీ అదే శాఖలో మరింత పెద్దపీట వేయడంపై సర్వత్రా ఆ శాఖ పనితీరులో గుసగుసలు వినిపిస్తున్నాయి.

**కొలువు ఒకచోట.. నెలవు మరోచోట**

ఆ ప్రాంతపు ఆ పోలీసులకు జిల్లా కేంద్రంలోని ఓ ప్రధాన నిఘా విభాగం సీఐ పూర్తి అండదండలు సహాయ సహకారాలు ఉన్న కారణంగానే వారి రోజువారి వ్యవహారాలు మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. ఏకంగా పోలీసు ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించి వారికి వత్తాసు పలికి నివేదికలు సిద్ధం చేసిన ఆ సీఐ వ్యవహార శైలి బహిరంగ విమర్శలకు తావిచ్చేలా ఉంది. ఆ సీఐ ఏళ్ల తరబడి అనంతపురం నగరంలో జిల్లాను వీడకుండా ఎక్కడా విధులు నిర్వహించకుండా ఎన్నికల నియమ నిబంధనలను పూర్తిగా తుంగలోకి తొక్కారనీ, ఈయనకు ఏపీతో పాటు ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకలకు చెందిన మట్కా, గంజాయి, కల్తీ మద్యం లకు సంబంధించిన ముఠాలతో మంచి సంబంధాలు ఉన్నాయని 'మేజర్ న్యూస్' కు సమాచారం. ఇటీవల కాలంలో ఈ సిఐ ఆదాయానికి మించిన అక్రమాస్తులు రూ. కోట్లకు దాటిపోయాయని విశ్వసనీయ సమాచారం. అందువల్లే కొందరు ఉన్నతాధికారులు సైతం ఆయన మోచేతి నీళ్లు తాగుతూ ఏమి పట్టించుకోకుండా ఆ సీఐని, ఆ సీఐ కనుసన్నల్లో పనిచేసే అవినీతి సిబ్బందిని వెనకేసుకొస్తున్నారని సమాచారం.

**అక్రమ సొమ్ములో సీఐకి షేర్?**

ఆ ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ కు వచ్చే అక్రమ సొమ్ములో ఈ సీఐ కి పెద్ద మొత్తంలోనే షేర్ ఉందని అందువల్లే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారించి చర్యలు తీసుకోవాల్సింది పోయి తప్పుడు నివేదికలు సిద్ధం చేసి రక్షించే పనిలో పడ్డారని తెలిసింది. ఈ వ్యవహారంపై సొంత శాఖలోనే సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. వాళ్లు గత కొన్ని ఏళ్ల నుంచి అక్కడే తిష్ట వేసి అధికార,ప్రతిపక్ష పార్టీల మధ్య చిచ్చులు రేపుతూ వారి పబ్బం గడుపుకునే విధంగా వ్యవహరిస్తున్నారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో వారి పై శాఖా పరమైన విచారణ నివేదికలు తయారుచేసి, ఇతర ప్రాంతాలకు బదిలీ చేసేలా ఉత్తర్వులు సైతం బయటికి వచ్చాయి. కానీ వాటిని కనీసం బయటకు రాకుండా వారు అక్కడి నుంచి బయటకు వెళ్లకుండా అక్కడే విధులు నిర్వహించేలా పక్కా ప్లాన్ ప్రకారం ఆ సి ఐ స్కెచ్ వేసి మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి బలం చేకూరుస్తూ వారికి సంబంధించిన నివేదికలలో ఆ ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ లకు పూర్తి మద్దతుగా ఆ సిఐ నివేదికలను అందజేశారనీ దీంతో వారిపై ఎలాంటి చర్యలు శాఖపరమైన బదిలీలు లేకుండా వారు అక్కడే తిష్ట వేసి మొత్తం వ్యవహారాన్ని చక్కబెడుతున్నారు. ఇంత తతంగం జరుగుతున్నా జిల్లాలోని ఉన్నతాధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## రాయదుర్గం మండలం రాతిబావివంక, చదం గొల్లలదొడ్డి గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్... కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

**రౌడీషీటర్లు, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో ఆకస్మిక తనిఖీలు**

**29 కర్నాటక మద్యం టెట్రా పాకెట్లు స్వాధీనం**



**రాయదుర్గం మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు రాయదుర్గం మండలంలోని రాతిబావివంక, చదం గొల్లలదొడ్డి గ్రామాలలో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ మరియు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రాయదుర్గం యు.పి.ఎస్ సి.ఐ శ్రీనివాసుల ఆధ్వర్యంలో రాయదుర్గం స్టేషన్ సిబ్బంది మరియు కేంద్ర సాయుధ బలగాలచే ఈ రెండు గ్రామాల్లోని ప్రధాన రహదారులు, కాలనీలలో కవాతు కొనసాగింది. స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం నిర్భయంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ గొడవలు, అల్లర్ల జోలికెళ్లకుండా ప్రశాంతంగా మెలగాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకుండా పోలీసుశాఖతో సహకరించాలని కోరారు. అనంతరం ఈ రెండు గ్రామాల్లోని రౌడీషీటర్లు, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. చదం గొల్లలదొడ్డి గ్రామంలో జి.నాగభూషణం ఇంటి వద్ద నిర్వహించిన తనిఖీలలో 29 కర్నాటక మద్యం టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.

## వీర శైవ లింగాయతుల సమావేశానికి తరలిరండి

**టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మరియప్ప**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం రాంనగర్ నందు శ్రీ బసవేశ్వర స్వామి రైసెమిల్ నందు మే రెండవ తేదీన సాయంత్రం వీరశైవలింగయతుల సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశానికి రాయదుర్గం నియోజకవర్గం లో ఉండే వీర శైవ లింగాయత్ లో సభ్యులంతా తప్పక హాజరు కావాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మరియప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అరిగిండోని అభినవ సిద్ధలింగా స్వాములు మరియు పాల్తూరు శ్రీ చెన్నవీరశివచార్యులు విచ్చేయుచున్నారు అన్నారు. అలాగే రాయదుర్గం తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి శ్రీ కాలవ శ్రీనివాసులు మరియు అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ ముఖ్య అతిథులుగా హాజరుఔతున్నారు అన్నారు.



## గోరంట్ల టిడిపిలో రచ్చ..రచ్చ

**గోరంట్ల, మేజర్ న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య ఆదివారం సాయంత్రం రచ్చ రచ్చ జరిగింది. తెలుగుదేశం పార్టీ కోసం నువ్వు ఎం చేశావంటే నువ్వే చేశావాంటు ఒక్కరిపై ఒక్కరూ మాటల యుద్దనికి దిగారు. ఇందుకు సంబంధించిన వివరాలు మేరకు నేడు గోరంట్ల పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాట్లుకు సంబంధించిన విషయాపై చేర్చించేందు పెనుగొండ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ భర్త వెంకటేశ్వర్లు స్థానిక మండల కన్వీనర్ సోము శేఖర్ ఇతర నాయకులు సమావేశం అయ్యారు. సోమవారం నాడు గోరంట్ల పట్టణంలో ఎన్నికల ప్రచారంపై మాట్లాడుతున్న తరుణంలో ప్రచార బాధ్యతలు పార్టీలో ఏనాడు చురుగ్గా పనిచేయని జూనియర్లకు బాధ్యతలు ఇచ్చారని గత 5 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేస్తున్న వారిని ఎందుకు గుర్తించడం లేదని వెంకటరమణ పల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు హంపయ్య పార్టీ నాయకులను ప్రశ్నించారు దీంతో ఆగ్రహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు హంపయ్యపై విరుచుకుపడ్డారు. నువ్వు తెలుగుదేశం పార్టీ కోసం ఎం చేశావు అంటూ నిలదీశారు. మేము చెప్పినట్లు వింటేనే ఇక్కడ ఉండు లేకుంటే వెళ్లిపో అంటూ అక్కడ నాయకులు హుకుం జారీచేశారు దీంతో ఒక్కసారిగా తెలుగుదేశం పార్టీలో గందరగోళం నెలకొంది పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి రచ్చ రచ్చ చేశారు. దీంతో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ నాయకుల తీరు నచ్చక అలిగి ప్రచారానికి రండి చూదాం అంటూ శపథం చేస్తూ అలిగి వెళ్లిపోయారు ఇప్పటికే తెలుగుదేశం పార్టీ హిందూపురం ఎంపీ అభ్యర్థి పార్థసారథి వర్గీయులు మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప వర్గీయులు మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమంటుంటే సాక్షాతూ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో నాయకులు కార్యకర్తలు ఒక్కరిపై ఒక్కరు మాటల యుద్దనికి దిగడం చేర్చనీయాంశంగా మారింది.

## పెద్దాయనకు పాదాభివందనం చేసిన అమిలినేని సురేంద్రబాబు



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ అన్నా, ఆ పార్టీ జండా అన్నా చాలా మందిలో ఊహిం చని విధానా పూనకాలువస్తాయి. ఈ సందర్భంలో ఆదివారం కుం దుర్పి మండలం ఎర్రగుంట గ్రామానికి ఎన్నికల ప్రచారం వెళ్లిన ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు కు శ్రీరంగప్ప అనే 7 పదులు వయసు దాటిన ఓ పెద్దాయన కనిపించాడు. అతన్ని దగ్గరికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకుం టున్న సందర్భంలో ఆ పెద్దాయన ఎగిరి గంతేశాడు. అన్న నందమూరి తారక రామారావు పెట్టిన పార్టీ ముందు ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంలో పెద్దాయనకు పాదాభివందనం చేసుకున్న సురేంద్ర బాబును చూసి అక్కడున్న పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలందరూ ఆశ్చర్యపోయారు. పెద్దలంటే గౌరవం వినయం విధేయతా ఉన్న సురేంద్రబాబుకు మంచి భవిష్యత్తు ఉందని కొనియాడారు.

## కర్నూలు నియోజకవర్గ అబ్జర్వర్ గా రాయల్ మురళి



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాయల్ మురళీమోహన్ ని కర్నూలు జిల్లా కర్నూల్ సిటీ నియోజకవర్గానికి ఎన్నికల అబ్జర్వర్‌గా నియమించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాయల్ మురళి కీలకంగా తెలుగు దేశం పార్టీలో క్రమశిక్షణతో పని చేస్తూ అందరి మన్నలు పొంది 2014లో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా అనంతపురం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా పదవులు పొంది పనులు చేసినటువంటి రాయల్ మురళి మరో అరుదైన అవకాశం 2024 ఎన్నికల్లో కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి టీజీ భరత్ ఎన్నికల పరిశీలకుడుగా నియమించారు నియమించినందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జాతీయ పార్టీ అధ్యక్షులకు జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు, రాయల్ మురళి కృతజ్ఞతలు తెలియజేశారు రాయల్ మురళి ఒక విశిష్టత ఉంది 2004 2009 2014 2019 2024 ఇతను ఎక్కడ ఉంటే అక్కడ వారికి తెలుగుదేశం పార్టీ బీఫామ్ వచ్చినది ఇతను ఎవరి దగ్గర ఉంటే వారికి ఎమ్మెల్యే టికెట్ వచ్చినది. ఇతను నమ్ముకున్న నాయకులను ప్రతిసారి టికెట్ వచ్చింది.





## ముఖ్యమంత్రిని కలిసిన ఏడీసీసీ బ్యాంకు చైర్మన్

### ఆత్మీయంగా పలకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : తాడిపత్రి సిద్ధం సభకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ఎం లిఖిత, మాజీ చైర్మన్ వీరాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆత్మీయంగా పలకరించారు.



## జగన్‌కి ఘన స్వాగతం పలికిన హిరాపురం ఫయాజ్ బాష

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణానికి ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదివారం విచ్చేసిన సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు, ఫయాజ్ భాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాష విశ్వగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

# టిడిపిలోకి చేరే వారికి అండగా ఉంటాం

### ఓ వైపు దాడులు జరుగుతున్నా.. ఇంకో వైపు టీడీపీలోకి వలసలు





## ఎవరైనా ధైర్యంగా రావచ్చన్న పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

### రాప్తాడులో వైసీపీ నుంచి టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వెళ్తున్న వారిపై దాడులు చేస్తున్నా కూడా వలసలు ఆగడం లేదు. ప్రతి రోజు ఆ పార్టీ నుంచి వందల సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. తాజాగా మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్థ సమక్షంలో 70కుటుంబాల నాయకులు, కార్యకర్తలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. కనగానపల్లి మండలం బాలేపాళ్యం గ్రామానికి చెందిన 9మంది, రామగిరి మండలం పేరూరు గ్రామానికి చెందిన 14మంది వైసీపీ నాయకులు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కనగానపల్లి మండలం కే.ఎన్.పాళ్యం గ్రామానికి చెందిన 15మంది వైసీపీ నాయకులు పరిటాల శ్రీరామ్ సమక్షంలో పార్టీలో చేరారు. కనగానపల్లి మండలం, వేపకుంట గ్రామానికి చెందిన 10మంది, రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన నలుగురు వైసీపీ నాయకులు పరిటాల సునీత సమక్షంలో పార్టీలోకి చేరారు. అనంతపురం రూరల్ మండలం కామారుపల్లి గ్రామానికి చెందిన 5మంది వైకాపా నాయకులు, కనగానపల్లి మండలం భానుకోట గ్రామానికి చెందిన 6మంది వైసీపీ నాయకులు పరిటాల సిద్దార్థ సమక్షంలో పార్టీలో చేరారు. వీరి చేరికతో అనంతపురం, వెంకటాపురం క్యాంపు కార్యాలయాల్లో సందడి నెలకొంది. ఈసందర్భంగా పరిటాల సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి రావాలనుకుంటున్న వారు ధైర్యంగా పార్టీలోకి రావచ్చున్నారు. మిమ్మల్ని ఎవరు బెదిరించినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యం ఉంటుందని.. అంతా పార్టీ గెలుపు కోసం పని చేయాలన్నారు.

## జన జాతర తాడిపత్రి!!

▸▸ మొదటి పేజీ తరువాయి



ఈ ఎన్నికలలో మహాకూటమి కి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 2014 ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి బాబు అంటూ ప్రశ్నించారు. ఈ ఒక్క జగన్ను ఢీకొట్టేందుకు జెండాలు జతకట్టుకొని గుంపులు గుంపులుగా వస్తున్నారని తెలియజేశారు. ఒక్క జగన్ మీద వారు యుద్ధం కోసం వస్తున్నారని మీరంతా పక్క నిలవాలని పిలుపునిచ్చారు. మీ కుటుంబానికి మంచి చేసిన ఈ ప్రభుత్వానికి ప్రజా మద్దతు అవసరమని కోరారు. బాబు నువ్వు నమ్మడం అంటే పులి నోట్లో తల పెట్టడమేనని, చంద్రముఖిని నిద్ర లేపటమేనని, వదల బొమ్మాళి వదల అంటూ నిద్రపోయిన చంద్రముఖిని లేపటమేనని, పేదవాడి ఇంటికి పశుపతిని పిలవడమేనని ఆయన తెలియజేశారు. ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యే ఎంపీలను ఎన్నుకోవడం కాదని రాష్ట్ర భవిష్యత్తును పేద కుటుంబాల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని గుర్తు చేశారు. చంద్రబాబు చెప్పిన అసత్య హామీలతో సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మీ బిడ్డ జగన్కు మోసం చేయడం తెలియదని ప్రజల పక్షాన పేదలకు అండగా నిలబడమే తెలుసు అని తెలిపారు. తమ పార్టీకి జెండాల పొత్తులేదని కేవలం ప్రజల పొత్తు మాత్రమే ఉందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను 99% అమలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదని తెలియజేశారు. తాము అమలు చేస్తున్న మేనిఫెస్టో ఒక బైబిల్ ఒక ఖురాన్ ఒక భగవద్గీత లాంటిదని తెలిపారు. ప్రజల దీవెనలు ప్రజల ఆశీస్సులను కోరుతున్నామని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 130 సార్లు బటన్ నొక్కి రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలను డైరెక్ట్ గా మహిళల ఖాతాలకు లబ్ధిదారుల ఖాతాలకు అందించిన ఘనత తమ ప్రభుత్వాన్ని దాన్ని తెలిపారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా డైరెక్టుగా లబ్ధిదారులకు చేర్చిన ఘనత ఈ ప్రభుత్వానిదని తెలిపారు. మహాకూటమికి ఓటుతో బుద్ధి చెప్పాలని మరోసారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వానికి ప్రజాబలమే అండ

### సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటు వేయండి

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

### బ్రహ్మరథం పట్టిన ప్రజలు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ప్రతి కుటుంబానికి ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు అందించి జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని మళ్ళీ ఆశీర్వదించి, అధికారంలోకి తీసుకురా వాలని శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి ఎస్సీ కాలనీ, కొర్రపాడు, నీలారెడ్డిపల్లి, చెన్నంపల్లి గ్రామాలలో "మన ఊరికి మన వీరా" కార్యక్ర మంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ నాయకులతో, శ్రేణులతో కలసి వీరాంజనేయులు చేపట్టారు.ఆయా గ్రామాల్లో ప్రజలు, మహిళలు హారతులు ఇచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ఐదేళ్లలో జగనన్న చేసిన సంక్షేమాన్ని వివరిస్తూ, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.వీరాంజనేయులు మాట్లాడుతూ.. జగనన్న జనం మెచ్చిన నాయకుడని, మళ్లీ ఆశీర్వదించి, గెలిపిస్తేనే సంక్షేమ పథకాలు ఇంటి వద్దకు వస్తాయని, పనిచేసే ప్రభుత్వానికి మద్దతు పలకాలన్నారు. టిడిపి నాయకుల మాయ మాటలు విని మోసపో వద్దని సూచించారు. చంద్రబాబు 40 ఏళ్ల రాజకీయ అనుభవమంటూ రాష్ట్రానికి ఏమి చేయలేదని విమర్శించారు. ఒకవేళ చంద్రబాబు నాయుడు అధికారం లోకి వస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు దాదాగిరి చేస్తాయన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు నామరూపాల్లేకుండా పోతాయని, పిల్లల భవిష్యత్ అగమ్య గోచరంగా మారుతుందని వివరించారు. అదే జగనన్న అధికారంలోకి వస్తే ప్రభుత్వ పథకాలు పార్టీలకతీతంగా మన ఇంటిని వెతుక్కుంటూ వస్తాయని గుర్తు చేశారు. జగనన్న చెప్పాడు అంటే చేస్తాడని ప్రజలు నమ్ముతున్నారన్నారు. అదే చంద్రబాబు నాయుడు చేయాడు అనే విషయం రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలుసున్నారు. జగనన్న తీసుకొచ్చిన మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేస్తారన్నారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను మెజార్టీతో గెలిపించాలని కోరారు. తన గెలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం..

**- ఇది మన కోసం కాదు.. రాష్ట్ర భవిష్యత్ కోసం...**

**- క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల సమావేశంలో మాజీ మంత్రి పరిటాల సునీత..**

రామగిరి మేజర్ న్యూస్: ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితు ల్లో చంద్రబాబును మళ్లీ ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సిన అవస రం ఎంతైనా ఉందని.. ఇది మన కోసం కాదు.. రాష్ట్ర భవిష్యత్ కోసమని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జిలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాయకులందూ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికలు ఎంతో దూరం లేవని.. కేవలం 15రోజులు మాత్రమే ఉన్నాయని.. ఇలాంటి పరిస్థితుల్లో మనం ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని.. ప్రతి గడపను తాకాలన్నారు. ఈ 15రోజులు కష్టపడితే మన మెజార్టీ ఇంకా పెరుగుతుందన్నారు.

### అన్ని వర్గాల కోసం చంద్రబాబును మళ్లీ రప్పిద్దాం...

ఇదే సమావేశంలో పరిటాల సునీత రాష్ట్రంలో గత ఐదేళ్లలో ఏ వర్గానికి ఎంత అన్యాయం జరిగిందన్నది వివరించారు. అలాగే విద్యార్థులకు, నిరుద్యోగుల విషయంలో చంద్రబాబు ఎన్ని పథకాల ద్వారా లబ్ధి చేకూర్చారో అందరికీ తెలిసిందేనన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్కరికీ మంచి చేయకపోగా.. ఇలాంటి సమయంలో మళ్లీ మనం చంద్రబాబును రప్పించాల్సిన అవసరం ఉందన్నారు.

## వాహనాల తనిఖీ



అనంతపురం మేజర్ న్యూస్ : పామిడి పట్టణంలోని అమృత హైపర్ మార్ట్ వద్ద ఆదివారం ం ఎస్ఐ రాజు నేతృత్వంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతలపై తగిన సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ పెట్టుకొని ద్వి చక్ర వాహనాలను నడుపాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుపరాద న్నారు. అలాగే సరదా కంటూ అతి వేగం మంచిది కాదని యువతకు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై చౌడేశ్వరీ దేవి భక్తులకు దర్శనం

అమడగూరు, మేజర్ న్యూస్ :మండల కేంద్రం లో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి జ్యోతి బ్రహ్మో త్సవాలలో భాగంగా ఆదివారం చౌడేశ్వరీ దేవి ఆశ్వ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చింది. రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన అశ్వర్థమ్మ, పి.యల్ ఎన్ రెడ్డి, శ్రీరామిరెడ్డి కుటుంబ సభ్యులు ఉత్సవ ఉభయ దారులుగా వ్యవహ రించారు అమ్మవారు అశ్వ వాహనంపై మంగళ వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాల చేస్తూ పుర వీధులు గుండా ఊరేగింపుగా గ్రామ నడి బొడ్డున వున్న ఉట్టీ వరకు భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం ఉట్టి దగ్గర అమ్మవారికి ప్రత్యేక పూజలు గావిం చారు. దర్శనం కోసం భక్తులు అడుగడుగునా పసు పు కుంకుమ టెంకా యలు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా పలువురు భక్తులు కోసం అన్నదాన కార్యక్ర మాలు నిర్వహించారు. కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలు నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తుల కోసం సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాలలో అవంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మగ్బూల్ బాషా ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



## రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న జగనన్నకు అండగా నిలుద్దాం..

**- బెంగళూరులో తెలుగువారి ఆత్మీయ సమావేశంలో కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్**




కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రాభివృద్ధికి నిరం తరం కృషి చేస్తున్న సీఎం జగనన్నకు మీరంతా తోడుగా నిల బడాలని కదిరి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ పేర్కొన్నారు. ఆదివారం బెంగళూరులోని ఎలక్ట్రానిక్ సిటీ సమీ. పంలో దొడ్డతోగూర్లో ఏర్పాటుచేసిన తెలు గువారి ఆత్మీయ సమా వేశానికి ఆయనతో పాటు హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి 99 శాతం హామీలను నెర వేర్చి నట్లు తెలిపారు. మళ్లీ ప్రకటించిన మేనిఫె స్టోలో అమలకు సాధ్య మయ్యే హామీలే సీఎం జగనన్న ప్రకటించారని పేర్కొన్నారు. ముఖ్యంగా కదిరి నియోజకవర్గ, తెలుగు వారందరూ మద్దతు కోరడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రవీణ్ రెడ్డి, విజయ్ రెడ్డి, కుమార్ రెడ్డిలకు అభినంద నలు తెలిపారు. ఇంత ఎండను సైతం తట్టు కొని ఈ సమావేశానికి హాజరైన మా తెలుగు సోదరులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు పేర్కొన్నారు . రాష్ట్రం లో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బెంగళూ రులో నివసించే హిందూపురం పార్లమెంట్ పరిధిలోని తెలుగు వారందరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మీ ఓటు హక్కు ను వినియోగించుకో వాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడ టానికి తెలుగు వారం దరూ ఏకమై ఓటు అనే ఆయుధం ద్వారా ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పా ల్సిన సమ యం వచ్చిందన్నారు.తెలుగు వారు ఎక్కడు న్నా జగనన్న అందించే ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారు. వాలం టీర్ల ద్వారా మీరు ఎక్కడున్నా మీ వద్దకు చేర్చే వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కదిరి నియోజకవర్గ ప్రజలు వలసలు ఆపడమే నా మొదటి కర్తవ్యంగా భావించి మన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాను. అందులో భాగంగా నియోజకవ ర్గంలోని చెరువులకు నీరందించి వ్యవసా యరంగం ద్వారా రైతు లకు మేలు చేకూర్చ డమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు.

డిగ్రీలు పూర్తిచేసిన విద్యార్థులకు ఐటీ రంగం అందుబాటు లోకి తీసుకురావడంతో పాటు మన ప్రాం తంలోనే ఇండస్ట్రి యల్స్, గార్మెంట్స్ వంటి కంపెనీలు ఏర్పాటు చేసి నియోజ కవర్గ ప్రజలందరికీ ఉపాధి కల్పిం చడానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గమైన పులివెం దులకు కూత వేటు దూరంలో ఉన్న కదిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కలిగిన సీఎం జగనన్నతో చర్చించి నియోజకవర్గానికి కావలసిన అదనపు నిధులు తీసుకొస్తాం. ఆపై అభివృ ద్ధిని చేసి చూపిస్తా మన్నారు. స్వార్థంతో సొంత మనుషులకు మాత్రమే మేలు చేసే మోసకారి చంద్రబాబు మాటలు నమ్మితే రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి వెళుతుం దన్నారు. అమలు చేయాలేని హామీలు ఇచ్చి మాయమా టలతో స్వలాభం చూసుకు ే కూటమి సభ్యులతో జాగ్రత్తగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో కదిరి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, హిందూ పురం పార్ల మెంటు ఎన్నికల పరిశీలకులు వజ్ర భాస్కర్ రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్, సమీర్ ఖాన్ యువ నాయకు లు ప్రణీత్ రెడ్డి, ఎంజీ రెడ్డి, కదిరి మున్సిపల్ కౌన్సి లర్లు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతాంగాన్ని నిలువునా ముంచేశారు!

**- అరాచక పాలనను అంత మోదించడమే ఎన్డీఏ లక్ష్యం - మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట**



కదిరి, మేజర్ న్యూస్ :జగన్మోహన్ రెడ్డి పాలన కుట్రలు, కుతం త్రాలు, మోసాలు తప్ప ప్రజలకు చేసింది శూన్యమని, రాష్ట్ర ప్రజలు మరోసారి మోసం చేయడానికి బూటకపు మేనిఫెస్టో ని విడుదలు చేశారని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ విమర్శలు గుప్పించారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల 10 నెల ల కాలంలో జగన్మో హన్ రెడ్డి అరాచకాలకు వ్యతిరేకంగా ఆయన విధానాలను ప్రజలకు వివరించ డానికి ఎన్డీఏ కూటమి తరపున చార్జిషీట్ విడుదల చేస్తున్నా మన్నారు. జగన్ అరాచక పాలనను అంతముందించడమే ఎన్డీఏ లక్ష్యమని తెలిపారు. జగన్ విడు దల చేసిన మేనిఫెస్టో చూసి సొంత పార్టీ వారే విస్మయానికి గురై కుదేలైన పరిస్థితి దాపురించినట్లు విమర్శించారు. అధికా రాన్ని అడ్డం పెట్టుకొని అరాచకాలకు పాల్ప డిన జగన్‌కి వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నాలుగేళ్లుగా రైతులకు చేసింది శూన్యమని.. రైతన్నలను నిండా ముంచేసారని విమర్శించారు. వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఉద్యోగాలను నిండా మోసం చేశారంటూ మండిపడ్డారు. మద్య పానం నిషేధం చేసిన తర్వాతనే మళ్లీ ఓట్లు అడుగుతామని చెప్పి, నేడు ప్రభుత్వమే మద్యం షాపు లు నిర్వహిస్తున్నారని, ఏ ముఖం పెట్టుకొని మళ్ళీ ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. కుల మతాల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మోహన్ రెడ్డి ని ఇంటికి పంపడానికి ఎన్డీఏ కూటమి లక్ష్యమని తెలిపారు. ప్రజలంతా ఇప్పటికే వైసీపీ విముక్త రాష్ట్రాన్ని కోరుకుం టున్నారని, అలాగే కదిరిలోను సైతం టిడిపి జెండా ఎగుర వేయడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, తలుపుల మేడా శంకర్, జనసేన నాయకులు చలపతి తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరు ఆత్మీయ సభలో పాల్గొన్న నాయకులు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : బెంగళూరు లోని ఎలా క్రానిక్ సిటి సమీపంలో వైఎస్ఆర్సీపీ నాయ కులు నిర్వహించిన తెలుగు వారి ఆత్మీయ సభ లో మండల జట్పిటీసీ అనితా విశ్వనాథ్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి, ఎమ్. అగ్రహారం సర్పంచ్ విష్ణురెడ్డి లు పాల్గొని కదిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.యస్ మక్బుల్, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాం అందించారు. అనంతరం బెంగళూరులో నివాసం ఉండే మండల వాసులును కలిసి కర పత్రాలును ఇంటింటా పంచి ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని, గత ఎన్నికల హామీల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికే 99 శాతం అమలు పరిచారని, కుల, మత, వర్గ, పార్టీల బేదాభిప్రాయం లేకుండా అన్ని రకాల వారికి సమన్యాయం చేసిన ఘనత ముఖ్యమం త్రి జగన్ కే దక్కిందన్నారు. మళ్లీ పథకాలు అందాలంటే జగనన్న ను ముఖ్యమంత్రి చేసుకోవాలఅన్నారు. సోము శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# స్మశానాల విషయంలో కూడా రాజకీయాలేంటి?

**-వైసీపీ నాయకుల దురాగతాలకు హద్దే లేదా..?**
**-మేము అనుకుని ఉంటే రామగిరి మండలంలోకి అడుగు పెట్టే వారేనా..**
**-ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకులపై పరిటాల సునీత ఆగ్రహం..**



**రామగిరి మేజర్ న్యూస్:** వైసిపి నాయకులు గ్రామాల్లో చివరకు స్మశానాల విషయంలో కూడా రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రామగిరి మండలం కుంటిమద్ది పంచాయతీ, శేషంపల్లి, సుద్దకుంటపల్లి, తండా, కుంటిమద్ది ఎస్సీ కాలనీ, శ్రీహరిపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ ప్రాంతంలో పరిటాల సునీతకు ఘన స్వాగతం లభించింది. రోడ్ షోలు, ఇంటింటికీ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్థులనుద్దేశించి సునీత మాట్లాడుతూ ఈ ప్రాంతంతో మా కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఆరోజు పరిటాల రవి ఇక్కడ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. అలాగే టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా వివరించారు. టీడీపీ అధికారంలో ఉన్నన్ని రోజులు కుంటిమద్ది చెరువు నీటితో కళకళలాడిందన్నారు. తనకు ఓటు వేసినా వేయకపోయినా అన్ని ప్రాంతాలను సమానంగా భావించానన్నారు. అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేశానన్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం.. సాగునీటి విషయంలో తాగునీటి విషయంలో చివరకు స్మశానల విషయాల్లో కూడా రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎవరైనా చనిపోక తప్పదని.. చనిపోతే స్మశానాలకే వెళ్లాలని.. అలాంటి వాటికి రోడ్డు లేకుండా చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రామగిరి మండలానికి ఏం చేశారని ప్రశ్నించారు. . రామగిరి మండలంలో అన్ని గ్రామాలు ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నామని.. కానీ ప్రకాష్ రెడ్డి వారి అనుచరులు గొడవలు సృష్టిస్తున్నారన్నారు. అదే తాము అనుకుని ఉంటే ప్రకాష్ రెడ్డి రామగిరి మండలంలో అడుగు పెట్టే వారా అని నిలదీశారు. ప్రజలు అన్నీ గమనించి... అభివృద్ధి, సంక్షేమాన్ని అందించే వారికి ఓటు వేయాలని సునీత విజ్ఞప్తి చేశారు.

# రూ.కోట్ల ఆస్తులను పేదలకు పంచిన కుటుంబం మాది

**-ఏదో సాయం చేశానని కేతిరెడ్డి పేర్కొనడం హాస్యాస్పదం**
**-పార్టీలు మారితే బెదిరిస్తావా?**
**-కేతిరెడ్డిపై విరుచుకుపడ్డ బీసీ నాయకులు**




**ధర్మవరం మేజర్ న్యూస్ :** కోట్లాది రూపాయల ఆస్తులు ప్రభుత్వాలకు పేదలకు పంచిపెట్టిన కుటుంబం మాది అలాంటి కుటుంబం మీలాంటి వారి దగ్గర చేయి చాచి అడుక్కోవలసిన అగత్యం మాకెప్పుడూ పట్టలేదు అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసగించే అలవాటును మానుకోవాలని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి కోటి సూర్య ప్రకాష్ బాబు సూటిగా హెచ్చరించారు. ఆదివారం స్థానిక బిజెపి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కురుబ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, వాల్మీకి సంఘం నాయకులు గొట్లూరు చంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటి బాబు మాట్లాడుతూ తమ పిల్లలకు మెడికల్ సీట్ ఇచ్చానని ఎమ్మెల్యే కేతిరెడ్డి పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. వైయస్ జగన్ వద్దకు వెళ్లి మెడికల్ సీట్ పై అడగడం జరిగిందే కానీ ఏనాడు మీ దగ్గరికి వచ్చింది లేదన్నారు. మెడికల్ సీట్ కోసం నీ దగ్గర ఐదు లక్షలు రూపాయలు అప్పుగా తీసుకున్న మాట వాస్తవమే అన్నారు. నాలుగు కోట్ల విలువైన భూమిని జగనన్న కాలనీకి విరాళాన్ని ఇచ్చిన కుటుంబం మాది అని అలాంటి కుటుంబంపై అబాండాలు వేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. చంద్ర మాట్లాడుతూ నామినేషన్లకు కూడా డ్వాక్రా మహిళలను, ఉపాధి హామీ కూలీలను తరలించిన ఘనత నీది అన్నారు. ఉపాధి కూలీలను నామినేషన్ పిలిపించి అక్కడ మాత్రం హాజరైనట్లు సంతకాలు పెట్టించినది వాస్తవం కాదంటూ ఆయన ప్రశ్నించారు. గుడ్ మార్నింగ్ పేరుతో నీవు చేసిన అక్రమాలు దోపిడీలు నియోజకవర్గానికి కాదు రాష్ట్రవ్యాప్తంగా తెలుసు అన్నారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే 20 సర్వే నెంబర్ చెప్తాను మీరు ఆక్రమించుకోలేదని చెప్పాలన్నారు. నీవు చేస్తున్న అక్రమాలు అవినీతిపై శ్రీ శైలం మల్లన్న లేదా ఓంకారేశ్వర దేవాలయంలో ప్రమాణానికి సిద్ధం అంటూ హెచ్చరించారు.

# జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించండి



**పెనుకొండ మేజర్ న్యూస్** పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని 1వ వార్డులో,17వ వార్డు లో ఆదివారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి పెనుకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఉషశ్రీ చరణ్ తరఫున ఆమె సోదరి జోత్స్న ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు 17వ వార్డు నందు నారాయణమ్మ కాలనీ ,న్యూ కాలనీ, మహదేవపురం, రాజేశ్వరి కాలనీ పెనుకొండ ఇంటింటా వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ఆమె ప్రచారాన్ని నిర్వహించారు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలు గురించి ఓటర్లకు వివరిస్తూ గడపగడపకు తిరుగుతూ అక్క ఉషశ్రీ చరణ్ ని హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మను దీవించాలని ఇద్దరికీ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామాంజనేయులు , చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ లు సునీల్, వైశాలి జయశంకర్ రెడ్డి, కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, కన్వీనర్ నరసింహ, కౌన్సిలర్లు శేషాద్రి, తయు బ్ , కిరణ్, బాబు, కొండల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో మధుసూదన్ రెడ్డి ప్రచారం

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండలం వేల్పుమడుగు, మలాపురం విడపనకలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి ఇంటింట ప్రచారం నిర్వహించడం జరిగినది. అదే విధంగా గ్రామస్థాయి లో సమస్యల పైన ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకోవడం జరిగినది. ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలను మధుసూదన్ రెడ్డికి విశ్లేషించడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను నిర్లక్ష్యం చేస్తూ సర్పంచ్ నిధులు ఇవ్వక గ్రామస్థాయిని అభివృద్ధికి నోచుకోక గ్రామస్థాయిలో గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. వీరందరి సమస్యలు తీర్చుటకు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని వై మధుసూదన్ రెడ్డి ప్రజల్ని కోరడం జరిగింది. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని ఇలా చెప్పేవి చెప్పుకోకున్నటివి ఎన్నో పథకాలు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని చేసేదే చెప్తుందని ప్రజలకు వివరించడం జరిగినది.



## పరిశ్రమలుతీసుకువచ్చి ఉపాధి కల్పిస్తాం : బీకే

**ధర్మవరం మేజర్ న్యూస్ :** కరువు జిల్లాకునిలయమైన ఉమ్మడి అనంత జిల్లాకు మరిన్ని పరిశ్రమలతోపాటు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తాం. 2014 ఎన్నికలలో టీడీపీ 12 సీట్లు గెలిచి ఓ ప్రత్యేకతను సాధించడం ద్వారా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టుపట్టి జిల్లాకు కియాకార్ల పరిశ్రమను తీసుకువచ్చారు. వీటి వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 50వేల మంది దాకా ఉపాది పొందుతున్నారు. తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డివల్ల వచ్చిన జాకీ పరిశ్రమ కూడా పోగొట్టుకున్నామని దీని వల్ల దాదాపు 6వేల మందికి ఉపాధి దూరమైందన్నారు. ఉపాది అవకాశాలపై నారాలోకేశ్ అత్యంత శ్రద్దను కనబరుస్తున్నారన్నారు. సత్యసాయిజిల్లాలో తాగునీటి ఎద్దడి ఎక్కడెక్కడ ఉందో వాటిని తీర్చడానికి కచ్చితంగా కృషిచేస్తామన్నారు.పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమలకు కావాల్సినంత భూములు జిల్లాలో ఉన్నాయన్నారు. లేపాక్షి వద్ద 8వేల ఎకరాలు, మడకశిరలో 1600 ఎకరాలు, పుట్టపర్తిలో 2,400 ఎకరాలు, ఇంకా ఇతరనియోజవర్గాల్లో ప్రభుత్వ భూములు కొనుగోలు చేసైనా పరిశ్రమలు ఏర్పాటుచేస్తే అందరికి ఉపాది దొరుకుతుందన్నారు.దీంతో ఇతరులపై ఆదారపడే అవకాశం ఉండదన్నారు. వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు తీసుకురావడంతోపాటు ప్రతి రైతుకు లబ్దిపొందేవథకాలను దరిచేరేలా కృషిచేసి రైతుకు ఎన్డీఏ ప్రభుత్వం వెన్నుదన్నులానిలిచేలా కృషిచేస్తానన్నారు.



## టిడిపిలోకి ఉప్పునేసినపల్లి వైసిపి కార్యకర్తలు చేరిక



**ధర్మవరం మేజర్ న్యూస్ :** మండలంలోని ఉప్పు నేసిన పల్లి గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన పది కుటుంబాలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. పరిటాల శ్రీరామ్ వీరందరికీ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలోకి చేరిన వారిలోఎస్. విశ్వనాథ్, ఎస్ .అమర్నాథ్,ఎస్ ఆదినారాయణ, తిక్కయ్య, ముత్యాలు దాసరి నాగేంద్ర, దేవరకొండ తిక్కయ్య తదితరులు ఉన్నారు . కష్టపడి పనిచేసి ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించడంలో మీరందరూ కీలకపాత్ర పోషించాలని ఆయన కోరారు.

## అభ్యర్థి సత్యకుమార్ సతీమణి, కూతురు ఇంటింటా ప్రచారం

**-భారీ ఎత్తున పాల్గొన్న కాలనీవాసులు**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ఎన్ డి ఏ ఉమ్మడి బిజెపి ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి సత్యకుమార్ సతీమణి త్రివేణి, కూతురు సంస్కృతి పట్టణంలో ముమ్మర ప్రచారం చేపట్టారు. పట్టణంలోని వివిధ వార్డులలో ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపిస్తే లబ్ధి పొందే సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. వీరు ప్రచారానికి టిడిపి జనసేన మద్దతు సంపూర్ణంగా ఉండడంతో క్యాడర్ అంతా పాల్గొని ప్రచారం విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టో ఎటువంటి ఉపయోగకరంగా లేదని త్రివేణి పేర్కొన్నారు. ఎన్ డి ఏ భాగస్వామ్య పార్టీలు ఏర్పాటు చేసిన మేనిఫెస్టో జనరంజకంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి 20,000 రూపాయలు, చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 50 సంవత్సరాలు దాటిన బీసీలకు పింఛన్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ పథకాల లబ్ధి పొందాలంటే ప్రతి ఒక్కరూ ఎన్ డి ఏ పార్టీల తరఫున పోటీ చేస్తున్న బిజెపి టిడిపి అభ్యర్థులను గెలిపించి ఈ పథకాలను పొందవచ్చు అన్నారు.

## ప్రతి ఓటు వజ్రాయుధం లాంటిది

**- రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఓటు వజ్రాయుధం లాంటిదని, చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు వేయడం మన హక్కు అని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం అంబేద్కర్ సర్కిల్ డివైడర్ వద్ద నమూనా బ్యాలెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బ్యాలెట్ నమూనాలో ఎమ్మెల్యే అభ్యర్థుల గుర్తులు ఉంటాయని, ఏ విధంగా ఓటు వేయాలని విధానం కూడా చూపబడినదిని తెలిపారు. ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు ఎమ్మెల్యే అభ్యర్థులకు ఉపసంహరణ చేసుకొని అవకాశం కూడా ఉందని తెలిపారు. తదుపరి తుది జాబితాల ప్రకటన ఇవ్వబడుతుందని తెలిపారు.

## నెల్లూరు బారా షాహి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : మే 13న జరిగే వచ్చే ఎన్నికలలో కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ విజయం సాధించాలని కోరుతూ నెల్లూరులోని బారాషాహి దర్గా నందు రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు అహ్మద్‌అలీ, జిల్లా కార్యదర్శి సల్మాన్ ఖాన్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తోహిద్, అనిల్‌లు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అహ్మద్‌వలీ మాట్లాడుతూ కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ అహర్నిశలు ప్రజల కోసం ఆలోచించే నాయకుడని, ఆయనకు అల్లా దీవెనలు పుష్కలంగా ఉండాలని, వచ్చే ఎన్నికలలో ఆయన ఎమ్మెల్యే విజయం సాధించాలని ప్రార్థనలు నిర్వహించడం జరిగిందన్నారు. కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యే అయితే కదిరి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.

## బెంగుళూరులో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్. మక్బూల్‌కు ఘన స్వాగతం

**– ఆత్మీయ సమావేశం విజయవంతానికి ఆంజాద్‌ఖాన్, సమీర్‌ఖాన్‌ల కృషి**

**– ఇరువురిని అభినందించిన వైసీపీకి ఎమ్మెల్యే అభ్యర్థి**




కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : కదిరి నియోజకవర్గానికి చెందిన వారు కర్నాటక లోని బెంగుళూరు సిటితో పాటు తొగూరు, ఇతర ప్రాంతాలలో కంపెనీలలో పనులు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కదిరి ప్రాంతానికి చెందిన వారితో వైసీపీకి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్. మక్బూల్ అహ్మద్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆత్మీయ సమావేశం సందర్భంగా కదిరి పట్టణంలోని 24వార్డుకు చెందినవైసీపీ మైనార్టీ నాయకులు ఆంజాద్‌ఖాన్, సమీర్‌ఖాన్, ఫిరోజ్ ఖాన్ లు విస్తృత ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్. మక్బూల్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మలకు చెందిన ఘన స్వాతగం పలికారు. అనంతరం ఈ ప్రాంత ప్రజలు ఆత్మీయ సమా వేశంలో పాల్గొనేందుకు ఇరువురు నాయకులు ఇక్కడి వాసులతో చర్చించి, పాల్గొనేలా కృషి చేయడంతో వారిని ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థులు అభినందనలు తెలిపారు. సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి భోజన సదుపాయాలు, ఇతర ఏర్పాట్ల తమవంతుగా వారు కృషి చేశారు. మే 13న జరిగే ఎన్నికల పోలింగ్‌లో కదిరి నియోజక వర్గంలోని వారంతా ఓటింగ్‌లో పాల్గొనేలా చూస్తామన్నారు. వచ్చే ఎన్నికలలో కదిరి నియోజకవర్గంపై వైసీపీకి జెండా ఎగుర వేసేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఆదివారం ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు నిర్వహించిన ఆత్మీయ సమావేశం విజయవంతంపై కదిరి ప్రాంత వాసులు వారివురురికి అభినందనలు తెలిపారు.

## కిలాడి మేనేజర్.. పెంచల్ రెడ్డి అరెస్ట్

**– చెన్నై ఎయిర్ పోర్ట్ లో పట్టుకున్న పోలీసులు**

**– నల్లమాడ సిఐ, ప్రత్యేక పర్యవేక్షణలో మేనేజర్ అరెస్ట్**

అమడగూరు, మేజర్ న్యూస్ : అమడగూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు లో 2021,22 సంవ త్సరంలో అప్పటి మేనే జర్ గా విధులు నిర్వహిస్తూ రైతుల సొమ్మును తన మాయ మాటలతో రైతులను మభ్యపెట్టి దాదాపు రూ.50 లక్షల మేర రైతుల సొమ్మును అక్రమ పద్ధతిలో తన ఖాతాలోజమ చేసు కొని రైతులను మోసం చేసిన సంఘటన అప్పట్లో మండలంలో సంచలనం రేపింది. అప్పటి బ్యాంక్ మేనేజర్ చేతుల మోస పోయిన అమాయక రైతులు దిక్కుతోచక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఉన్నతాధికారు లకు పలుమార్లు రైతులు తమ బాధను వెల్లబోసుకున్నారు. అయినా బ్యాంకు మేనేజర్ పెంచల్ రెడ్డి గత రెండేళ్లుగా పరా రీలో ఉండడంతో రైతులు దిక్కుతోచుక అయోమయంలో పడ్డారు. అయితే బ్యాం కు మేనేజర్ కాజేసిన సొమ్మును ఆంధ్ర ప్రగ తి గ్రామీణ బ్యాంక్ అధికారులు రైతులే కట్టాలని ఒత్తిడి తీసు కురావడంతో రైతులు మరింత ఆందోళనకు గురయ్యారు. అయినా ఇంతవరకు రైతులకు రావాల్సిన సొమ్మును రాకపోవడంతో రైతు లు తీవ్రంగా నష్టపో యారు. ఎట్టికేలకు ఆదివారం నల్లమాడ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, ప్రత్యేక పర్యవేక్షణలో మేనేజర్ పెంచల్ రెడ్డి కౌలా లంపూర్ నుండి ఇండియా కు తిరిగి వచ్చే క్రమంలో చెన్నై ఎయి ర్పోర్టు అధికారుల సహాయంతో మేనేజర్ పెంచల్ రెడ్డి ని చెన్నై ఎయిర్ పోర్ట్ లో పోలీ సులు చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేశారు. రిమాండ్ నిమిత్తం కదిరి కోర్ట్ తరలించినట్లు ఎస్సై మక్బూల్ బాషా తెలిపారు. కోర్టు అనుమ తితో దర్యాప్తులో భాగంగా పెంచల్ రెడ్డి ని కోర్టు పోలీస్ కస్టడీ కి తీసుకొని విచారణ చేపడతామన్నారు. గత రెండేళ్లుగా రైతు లకు కల్లుగప్పి తప్పించుకుని తిరుగుతున్న మేనేజర్ పెంచల్ రెడ్డి అరెస్టు చేసిన పోలీ సులను రైతులు, మండల ప్రజలు అభినందించారు.



# రాష్ట్ర అభివృద్ధి.. టిడిపి లక్ష్యం

**– మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేయండి – ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్**

**తనకల్లు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కాబోతున్నారని టిడిపి ఎమ్మెల్యే అభ్య ర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొర్తికోట గ్రామ పరిధిలోని తిరుమలయ్యగారిపల్లి, కొండవెనుకపల్లి, మించల వారి కోట, తుమ్మలవారిపల్లి, కొర్తి కోట, మంగది న్నెపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా తిరుమలయ్య గారి పల్లిలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో క్రైన్ ద్వారా గజమాలతో సన్మా నించారు. కొర్తికోటలో మాజీ సర్పంచ్ మస్తాన్ వలీ, గజమాలతో మంగళ హారతులతో పూలు చల్లుతూ స్వాగతం పలికారు. అనంతరం గ్రామాల లోని ప్రతి ఇంటికి తిరుగుతూ అందరిని పలకరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. మే 13న జరుగు ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పార్థసారథిని గెలిపించాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలను తీరుస్తామని తెలిపారు. నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం అధికారంలోకి రావాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఈ రాష్ట్రం అభివృద్ధి పథకంలో ఉంటుం దన్న నమ్మకం కలిగిందని, అందుకు ప్రస్తుతం తెలుగుదేశం వైపు ప్రజలంతా చూస్తున్నారని తెలి పారు. ఎన్నికల్లో తెలుగుదేశం



బిజెపి జనసేన కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ రాజారెడ్డి, శంకర్ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ వలీ, దినకర ప్రసాద్ నాయుడు, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, జనసేన మండలాధ్యక్షుడు కేవీ రమణ, తోట సరో జమ్మ, ఎంపీటీసీ మంజునాథ రెడ్డి, గుడిపల్లి రెడ్డప్ప రెడ్డి, ఆనంద్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, సోంపల్లి నాగభూషణ, మిరాశి వేమ నారాయణ, బుగిడే చంద్ర, గోవిందు, హరి ప్రసాద్, దారం భాస్కర, శ్రీరాములు, నారాయ ణస్వామి, మా భాష, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుంచి వైసీపీలోకి వలసల పరంపర

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని పూలకుంట్లపల్లి పంచాయతీ పరిధిలోని దూదరగుట్లపల్లి గ్రామంలోని పలు టిడిపి కుటుంబాలు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీఎస్ కేశవరెడ్డి సమక్షంలో ఆదివారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి సాదరంగా ఆహ్వానించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండవాలు కప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో మర్రి మాకుల నరసింహు లు, మర్రిమాకుల భాస్కర, రామంజులు, క్రిష్టప్ప, లక్ష్మీదేవి, రామచంద్ర, ఆది నారాయణ, పలు కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న, పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కి ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరునట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగనన్న, ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి గెలుపు కోసం గట్టిగా కృషి చేస్తామన్నారు. దాంతో మండలంలోని చాలా గ్రామాలలో తెలుగు దేశం పార్టీ ఇప్పటికే తుడిచిపెట్టిక పోవడం ఆ పార్టీ శ్రేణుల్లో మింగుడు పడలేదు. ఆదివారం మండలంలోని దూదర గుట్లపల్లి గ్రామస్తులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో ఆ గ్రామం తెలుగుదేశం పార్టీ కాళీ అయింది పుట్టపర్తి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ నుంచి రోజురో జుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జోరందు కున్నాయి. ఇప్పటికే ఆమడగూరు మం డలంలో



తెలుగుదేశం పార్టీ నుంచి అగ్రశ్రేణి, ద్వితీయ శ్రేణి, నాయ కులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థపుచ్చుకోవడంతో మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలం రోజురోజుకు పెరుగుతోంది. మం డలంలో 10 గ్రామ పంచాయతీ నుంచి తెలుగుదేశం పార్టీ నాయకు లు కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ముమ్మరంగా సాగు తుండడంతో మండల వైఎస్సార్సీపీ శ్రేణులలో కొత్త ఉత్సాహం నెలకొంది. దాంతో మండలంలోని గ్రామ పంచాయతీలలో పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే తనయుడు కిషన్ రెడ్డి, ఇప్పటికే ప్రతి గడపకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వివరించి మొదట విడత ఎన్నికల ప్రచారాన్ని పూర్తి చేశారు. మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐదు వేలు పైచిలుక పైనే అఖండ మెజార్టీ సాధిస్తుందని ఆ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## టిడిపిలోకి వైకాపా కౌన్సిలర్ రహమత్ బీ

హిందూపురం, మేజర్ న్యూస్ : స్థానిక మునిసిపాలిటీ పరిధిలోని 12 వ వార్డు వైసిపి కౌన్సిలర్ రహమత్ బీ ఆదివారం మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొని టిడిపిలో చేరారు. తన వార్డు అభివృద్ధి కోసమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఆమె ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ విధానాలను నచ్చి ఆ పార్టీ కండువా కప్పుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ విజయానికి, కృషి చేస్తున్నట్లు రహమత్ బీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జె.వి అనిల్ కుమార్, నాలుగో వార్డ్ తెలుగుదేశం పార్టీ నాయకులు మహమ్మద్ షరీఫ్, డాక్టర్ బాబా తదితర తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, 12 వ వార్డు ప్రజలు వున్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో చిన్నారి మృతి..

అనంతపురం రూరల్ పరిధిలోని చిన్మయ నగర్ లో నివాసముంటున్న డిప్యూటి తహశీల్దార్ అనురాధ కుమారుడు షార్ట్ సర్క్యూట్ గురై అక్కడికక్కడే మరణించారు. వివరాల్లోకి వెళితే... చిన్మయ నగర్ లో ఓ నూతన భవన నిర్మాణం చేపడుతూ కరెంటు తీగలు ఇష్టాను సారంగ వేయడంతో అక్కడికి ఆడుకోవడానికి వెళ్లిన డిప్యూటి తహశీల్దార్ చిన్న కుమారుడు జగన్ సాయి రెడ్డి కరెంట్ తీగలు తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఇది గమనించిన తల్లిదండ్రులు కుమారుణ్ణి వెంటనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తల్లిదండ్రులు తెలిపారు.



# పేదరికం నిర్మూలన కోసమే సూపర్ సిక్స్ పథకాలు

## – ఎంఎల్ఏ అభ్యర్థి కందికుంట – జోరుగా పలు గ్రామాలలో కందికుంట ఎన్నికల ప్రచారం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** పేదరికం నిర్మూలన కోసమే టిడిపి అధి నేత చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని కదిరి టిడిపి అభ్యర్థి కందుకుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆది వారం మండల పరిధిలోని కొక్కంటి, చెక్కవారిపల్లి, కనుసా నివారిపల్లి, గొల్లవారి పల్లి, కడపల వారి పల్లి, కుంటమరవా, గణాధివారిపల్లి, దేగానివారి పల్లి, వంకపల్లి గ్రామాలలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. గ్రామాలలో ఏ ఇంటికెళ్లి న వెళ్లిన కందికుంటకు ఘన స్వాగతం తో ప్రజలు ఆదరించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీతో భాగంగా చెప్పిన సూపర్ సిక్స్ గ్యారంటీలు ప్రజల్లో బలంగా పాతికపోయి ఉన్నాయన్నారు. కూటమికి లభిస్తున్న అపూర్వ స్పందనకు బీజం అక్కడే పడిం దన్నారు. నిరుపేద లను అభివృద్ధి చేసేలా పూర్ టు రిచ్ ప్రతి ఇంటికి రక్షిత తాగు నీరు, బీసీల అభివృద్ధికి రక్షణ చట్టము, విద్యా ర్థులకు, యువతకు స్వయం ఉపాధి కోసం ఉద్యోగాల కోసం యువగలం, రైతులకు తోడుగా అన్నదాత, మహిళల అభివృద్ధి కోసం మహాశక్తి తదితర పథకాలను రానున్నాయన్నారు. ప్రతి ఒక్కరి ఆశలు ఆశయాలు నెరవేర్చ డమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి విస్తృతంగా జరిగేలా రానున్న ప్రభుత్వం పనితీరు ఉంటుం దన్నారు. కదిరి నియోజవర్గం నుండి బలమైన ప్రతినిధ్యం కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా పార్థసారథి, ఎమ్మె ల్యేగా కందికుంట వెంకటప్రసాద్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థిం చారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, కొక్కంటి దినకర్ నాయుడు, మధుకర్ నాయుడు, మాజీ కన్వీనర్లు శంకర్ నాయుడు, రాజారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, గేమే నాయక్ తండా సర్పంచ్ కాంతమ్మ, మహిళా నాయకురా లు తోట సరోజమ్మ, సోంపాలెం నాగభూ షణ, వాల్మీకి అశోక్ మిరాశి వేమ నారా యణ, మాజీ ఎంపీ టీసీ రెడ్డప్ప రెడ్డి, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, చిన్నప్ప, మిలిటరీ కిష్టప్ప, మాధవ రెడ్డి, నారాయణరెడ్డి చామంతి వెంకట రమణ, దేగనివారిపల్లి శంకర్ నాయుడు, వార్డు మెంబర్ దామో దర ఓబులేసు, శ్రీనివా సులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## వాహనాల తనిఖీ చేసిన ఎస్ఐ

గాండ్ల పెంట, మేజర్ న్యూస్ : పోలీస్ ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు మండలంలోని వేపరాల బస్టాండ్ ప్రాంతంలో కదిరి – రాయచోటి రహదారిపై ఆదివారం సాయంత్రం ఎస్సై కృష్ణవేణి వాహ నాల తనిఖీ చేపట్టారు. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో చేపట్టడం జరిగిందని తెలిపారు.



కార్యక్రమంలో పాలిసీబ్బంది రామయ్య, రాజు, గురు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థుల విజయంకోసం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పామిడి ప్రభు త్వ జూనియర్ కళాశాల ఎదురుగా గల బైబిల్ మిషన్ చర్చిలో ఆదివా రం టీడీపీ అభ్యర్థుల విజయంకు ఫాస్టర్ అద్భుత్కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, గుంతకల్లు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీయే అభ్యర్థి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ టీడీపీ, జనసేన నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాయంత్రం పట్టణంలోని 11, 12వ వార్డులలో గుమ్మనూరు మదన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు చేకూర్చే సంక్షేమ పథకాలుపై కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దాసరి లక్ష్మీకాంతమ్మ, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా, మాజీ కౌన్సిలర్లు శ్యామ్రావు, చెన్నవరం మహబూబ్ బాషా, ప్రసాద్, మాజీ ఎంపీటీసీలు జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహనకృష్ణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా

# కదిలిన తెలుగు ప్రొఫెషనల్ వింగ్..

## – ధర్మవరంలో బారీ ఎత్తున ర్యాలీ – అభ్యర్థులు బీకే పార్థ, సత్యకుమార్ యాదవ్‌తో ముఖాముఖీ



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా బెంగుళూర్ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ కదిలింది. ఆదివారం తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ఇంజనీర్లు భారీ ఎత్తున ధర్మవరంకు చేరుకుని టీడీపీ, బీజేపీ అభ్యర్థుల విజయం కోసం ర్యాలీ నిర్వహిం చారు. కాలేజ్ సర్కిల్ నుంచి ప్రారంభమైన వీరి ర్యాలీ కళాజ్యోతి, ఎన్టీఆర్, తేరుబజారు, కేపీస్ట్రీట్, దిమ్మల సెంటర్ మీదుగా కదిరిగేటు వద్దకు చేరుకుంది. అనంతరం సీఎన్బీ కల్యాణమండపంలో బెంగుళూ రు చెందిన తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ధర్మవరం ఉమ్మడి బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్, హిందూపురం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బీకే పార్థసారథిలతో ముఖాముఖీ సాగింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధర్మవరం, పెనుకొండతో పాటు సత్యసాయిజిల్లాలో చేపట్టేబోయేఅభివృద్ధి కార్యక్రమాలపై ముఖాముఖీ ప్రధానంగా సాగింది.

పాండు( తెలుగు ప్రొఫెషనల్ వింగ్):–బీజేపీలో మీరు(సత్యకుమార్) ఉన్నతస్థాయిలో ఉన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిస్తే మీ పలుకుబడిన ఉపయోగించి ధర్మవరం,పుట్టపర్తి, పెనుకొండ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా ఏర్పాటుచేస్తే అభివృద్ధి చెందుతుందన్న భావన ఇక్కడ ప్రజల్లో ఉంది. ఆ దిశగా మీ వంతు కృషిచేయగలరా?

**సత్యకుమార్ యాదవ్:** ఎక్కడైనా దేశం బాగుపడితే రాష్ట్రం అదే బాటలో నడుస్తుంది. రాష్ట్రం బాగుపడితే స్థానిక ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుంది.వెం. కయ్యానాయుడు ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామీణాభవృద్ధి, సమాచార, హౌసింగ్ తదితర శాఖలతో పాటు ఉపరాష్ట్రపతి పదవిని చేపట్టారు. ఆయన వద్ద తాను సహాయకునిగా పనిచేయడం వల్ల అభివృద్ధిపై ఒక అవగాహనకు వచ్చాం. గ్రామానికి రోడ్డు వేయడం వల్ల అక్కడికి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడానికి వీలవుతుంది. ఎన్డీఏ ప్రభుత్వంలోని ప్రతి ప్రజాప్రతినిదికి తమ ప్రాంతంలో అభివృద్ధి చేయాలనే మక్కువ ఉంటుంది. తాను కూడా ఎంపీగా గెలవబోయే పార్థసారథిని కలుపుకుని జిల్లాలోని అనుకూలమైన నియోజకవర్గాల్లో పర్యాటక కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్గించే బాధ్యతతను కచ్చితంగా తీసుకుంటాం.

**రామకృష్ణ,( చేనేత కార్మికుడు):** ధర్మవరంలో పవర్లూమ్స్ విచ్చలవిడిగా రావడం వల్ల చేనేత వ్యవస్థపూర్తిగా అడుగంటి పోతుంది తిరిగి చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకురావడానికి ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారు.

**సత్యకుమార్ యాదవ్:** ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పాలనలో అటు జగన్, ఇటు కేతిరెడ్డి పాలన వల్ల చేనేత పరిశ్రమ నిర్వీర్యమైపోయింది. సాక్ష్యాత్తు జగన్ ఎన్నెన్నో హామీల్చిరు. ఒక్కహామీ కూడా నెరవేర్చలేదని అందరికి తెలిసిందే. కేతిరెడ్డి చేనేత పరిశ్రమను అడ్డుపెట్టుకుని దోచుకోవడం తప్పా వారికి సహాయం చేసిందంటూ ఏమీలేదు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను తామే ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. చేనేత వ్యవస్థను ఎలా అభివృద్ధి చేయాలో ఇప్పటికే ఓప్రణాళికను పరిటాల శ్రీరామ్ తోకలిసి సిద్దం చేసుకున్నా కేంద్రం నుంచి అనేకపథకాలు ఉన్నాయి. వాటిన్నంటిని తీసుకురావడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి మరిన్నిపథకాలు తీసుకువచ్చి చేనేతలకు అబివృద్ది ఎలా ఉంటుందో ఎలా ఉంటుందో చేసిచూపిస్తా అప్పులు ఇచ్చిన పాపానికి వైసీపీ ప్రభుత్వం బట్టలిప్పి కొట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తమ హయాంలో ఇలాంటివి జరిగితే అవతలివారు ఏ పార్టీవారైన ఉపేక్షించం. చేనేత పరిశ్రమలో రాజకీయప్రమేయం లేకుండా నిర్మూలించే బాధ్యతను తీసుకుంటా.

# వైసీపీలోకి 40 కుటుంబాలు చేరిక

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పామిడి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం 40 కుటుంబాలను గుంతకల్లు శాస నసభ్యులు వై వెంకటరామరెడ్డి కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ పాలనలో మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు. మైనార్టీల అభ్యున్నతి వైసీపీతోనే సాధ్యమని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవ రెడ్డి, పామిడి మాజీ ఉపసర్పంచ్ సాధిక్ వలి, సల్లాఉద్దాన్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాట పట్టాలంటే బాబును రప్పిద్దాం - బికే



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాట పట్టాలంటే బాబును మళ్లీ రప్పిద్దామని హిందూపురం పార్లమెంటు టిడిపి, బిజేపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి బికే పార్థసారథి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని 16 లక్షల మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లకు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అందించింది. కానీ ప్రస్తుతం ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కేవలం 8లక్షల మందికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడానికి కష్టపడిపోతుంది. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఉంది. ఈ సమయంలో టీడీపీ ప్రభుత్వం సుమారు 4,000 మందికి పైగా విద్యార్థులను అంబేద్కర్ విదేశీ విద్య ద్వారా విదేశీ చదువులను అందించింది. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరికీ విదేశీ విద్య అందించకపోవడమే కాకుండా ఆ పథకాన్ని రద్దు చేశారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మూడు బిజినెస్ సమ్మిట్‌ల ద్వారా 5,13,000 ఉద్యోగాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క బిజినెస్ సమ్మిట్ ద్వారా కేవలం 9,150 ఉద్యోగాలు మాత్రమే ఇవ్వగలిగారు. చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు రూ.5లక్షల వరకు వడ్డీలేని డ్వాక్రా రుణాలు ఇచ్చారు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రుణాలను కేవలం రూ.3లక్షలకు కుదించారు. చంద్రబాబు నాయుడు గారు అంగన్‌వాడీల జీతాలను రూ.6300లకు పెంచారు. కానీ జగన్ మోహన్ రెడ్డి వారి జీతాల పెంపుకు హామీ ఇచ్చి కేవలం కేవలం రూ.1,000లు మాత్రమే పెంచారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలను రూ.4 లక్షల వరకు అందించారు. అయితే జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పోరేషన్ లోన్స్ ను ఇవ్వడం పూర్తిగా ఆపేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్న క్యాంటీన్ల ద్వారా సుమారు 7.25 కోట్ల మందికి భోజనం అందించి వారి ఆకలి తీర్చింది. అలాంటి అన్న క్యాంటీన్లను జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత నిర్దాక్ష్యణ్యంగా మూసేయించించారు. జగన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో కేవలం 56,194 మందికి మాత్రమే సాయం చేశారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1523 కోట్లలతో దాదాపు 2.5 లక్షల మందికి ఆశ్రయం కల్పించారు. కానీ వైసీపీ మాత్రం కేవలం రూ.129 కోట్లను మాత్రంమే ఖర్చు చేసింది. దీంతో కేవలం 70,902 మందికి లబ్ధి చేకూర్చింది. టీడీపీ ప్రభుత్వం ప్రజల కోసం 12 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించి ఇస్తుంటే, ఇళ్లు ఇస్తామని పెద్ద ఎత్తున హామీ ఇచ్చిన జగన్ కేవలం 5 లక్షల అగ్గిపెట్టెల ఇళ్లు మాత్రమే నిర్మించారు. అలాంటి చంద్రబాబు నాయుడు నాలుగు కాలాల పాటు బాగుండాలని కోరుకుందామన్నారు.

# బడుగుల ప్రతినిధిగా సత్యన్నను చట్టసభకు పంపుదాం

**- సామాజికవేత్త గడ్డం రాజగోపాల్**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** దశాబ్దాలుగా పెత్తం దారులు, ధనవంతుల పాలనలో ఎటువంటి సహాయ సహకారాలు లేవని, అన్ని రంగా లలో వెనుకబడ్డామని, బడుగుల బాగు కోరే మనలో ఒకడైన వెనుకబడిన వర్గాలకు చెందిన సామాన్యుడు ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ను వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా చట్టసభకు పంపుదామని ఆదివా రం మండల పరిధిలోని ఎస్ బ్రాహ్మణపల్లి లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ధర్మవరం నియోజకవర్గ సామాజికవేత్త గడ్డం రాజ గోపాల్ పేర్కొన్నారు. సామాన్యుని ఇంట జన్మించి స్వయం కృషితో అంచెలంచ లుగా జాతీయస్థాయి నాయకుడుగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం బిజెపి తరఫున ఎన్నికల బరిలో నిలి చారని, మనలో ఒకడిగా నిలచి మన సాధకబాధకులు వింటూ వాటి పరి ష్కారానికి కృషి చేయగల సత్తా ఉన్న నాయకుడు అని అన్నారు. ఎటువంటి భేషజాలకు వెళ్లకుండా, సామాన్యుడు సైతం తన సమస్యలను నేరుగా ఆయన దృష్టికి తీసుకొని వెళ్లే పరిస్థితి ఉంటుందని అన్నారు. మనలో ఒకడైన సత్తన్నకు బడుగులం దరూ మద్దతుగా నిల వాలన్నారు. అప్పుడే మన కష్టాలు సమ స్యలు తీరుతా యన్నారు..సత్తన్న చిత్తశుద్ధి, పాలనా దక్షిత, ఉన్నత స్థాయి వ్యక్తులతో గల సం బంధాలు కారణంగా మన నియోజక వర్గంలో అభివృద్ధి సాధించగలరని ఆశయంతో ఆయనకు తనతోపాటు పలు వులు బడుగు బలహీన వర్గాలకు చెందిన



నాయకులు తోడుగా నిలిచామ న్నారు. భవిష్యత్తులో ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదురైనా నేరుగా తమ దృష్టికి తీసుకు రాగలర న్నారు. ఎటువంటి అవినీతి అక్రమ మర కలు లేని నిజాయి తీపరుడైన సత్యన్నను జరగనున్న ఎన్నికలలో అధిక మెజార్టీతో గెలిపించుకుందాం అన్నారు. ఈ కార్య క్రమంలో కదిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పార్థసారథి, కొట్టాల శ్రీరాములు, తది తరులు పాల్గొన్నారు. రాజగోపాల్ ఆధ్వ ర్యంలో పలువురు బిజెపిలో చేరిక మండల పరిధి లోని అడవి బ్రాహ్మణపల్లి, గాండ్లవారిపల్లి, ఎస్. బ్రాహ్మణపల్లి దగ్గర గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ధర్మవరం నియోజ కవర్గ సామాజికవేత్త గడ్డం రాజగోపాల్, సత్య కుమార్ సమక్షం లో బిజెపిలో చేరారు. వారికి సత్య కుమార్ యాదవ్ పార్టీ కండు వాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.

# నైతిక విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం

**- యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నైతిక విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మంచి మార్కులు సాధించడం పట్ల వారు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 594 మార్కులతో పట్టణములోనే ప్రథమ స్థానం సాధించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. నక్క వెంకటేశ్వర్లు పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వీరితోపాటు ఉమ్మడి జిల్లా ప్రముఖ ఆర్థోపెటిక్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు సెట్టిపి జయచంద్రారెడ్డి, సుధాకర్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషుగూడా పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన విద్య సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పట్టణంలోని 594 మార్కులతో ప్రథమ స్థానం 592 మార్కులతో తృతీయ స్థానం నిలవడంతో పాటు 500 మార్కులకు పైగా 36 మంది విద్యార్థులు రాణించడం



హర్షనీయమని తెలిపారు. ప్రథమ స్థానం వచ్చిన నిత్యశ్రీ కి పదివేల రూపాయలు, అదేవిధంగా 592 మార్కులతో నిలిచిన అనూషకు 8,000 నగదు తో పాటు మెమొంటోను అందజేశారు. అలాగే మొత్తం విద్యార్థులు అందరికీ మెమెంటోళ్ళతో పాటు బహుమతులను కూడా అందజేశారు. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ బృందానికి ఇతర సిబ్బందికి డ్రైవర్లకు క్లీనర్లకు ఆయాలకు క్యాష్ అవార్డులతో పాటు నూతన వస్త్రములను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు రామిరెడ్డి, కృష్ణమ్మ, కరెస్పాండెంట్ శెట్టిపి నిర్మల జయ చంద్రారెడ్డి, డైరెక్టర్లు శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలకు కంటి వెలుగును

# ప్రసాదించడమే మా ధ్యేయం

**- లయన్స్ క్లబ్ కమిటీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా ధ్యేయము అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు గూడూరు మోహన్దాస్, కార్యదర్శి గూడూరు రాజగోపాల్, కోశాధికారి వేణుగోపాలాచార్యులు తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా వన్ టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి శాస్త్ర చికిశా శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఈ లయన్స్ కంటి ఆసుపత్రిలో నిర్వహించబడే ఉచిత కంటి చికిత్స శిబిరాలు లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామి, ఆసుపత్రి ప్రమోటర్ గూడూరు నాగయ్య ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి శిబిరాలను పేద ప్రజలు శిబిరములో పాల్గొని నీ అంతత్వాన్ని పోగొట్టుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ శిబిరంలో 70 మంది కంటి రోగులు రాగా 36 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. వీరందరికీ ఉచితంగా కంటి ఆపరేషన్లతో పాటు ఉచితంగా కంటి అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. బిపి, షుగర్ ఉన్నవారు వాటిని అదుపులో ఉంచుకొని శిబిరానికి రావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ఆపరేషన్లో ధర్మవరంలోని ఎర్రగుంటలో గల లయన్స్ కంటి ఆసుపత్రి యందు నిష్ణాతులైన కంటి వైద్య నిపుణులు ఎన్ కిరణ్ కుమార్ చే కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. దగ్గర చూపు, దూరం చూపు ఇబ్బంది పడేవారు కి కంప్యూటర్ ద్వారా ఎర్రగుంట లోని లయన్స్ కంటి ఆసుపత్రిలో ఖచ్చితమైన కంటి అద్దములు కూడా పొందవచ్చునని తెలిపారు. అంతేకాకుండా ఆపరేషన్ అయినా కూడా చూపు తగ్గిన వారికి అతి తక్కువ ఖర్చుతో లేజర్ చికిత్స కూడా కలగని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు దాత పళ్లెం వేణుగోపాల్ తో పాటు గోశే రాధాకృష్ణ, సాగా రాధాకృష్ణ, వట్టి శివప్రసాద్, కొత్తపాలెం వెంకటేష్ కుమార్, పుట్లూరు నరసింహులు, నాగేంద్ర, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరుకున్నాం

**- ఫిర్యాదుల విషయంలో హేతుబద్ధత కలిగి ఉండాలి**

**- ఎన్నికల పరిశీలకుల జనరల్ అబ్జర్వర్లు వి. అన్బుకుమార్**




**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు 2024 కు కీలక ఘట్టం చేరుకున్న దృష్ట్యా ఎన్నికల యంత్రాంగం విధి నిర్వహణలో మరింత ఖచ్చితత్వం, నిబద్ధత కలిగి ఉండాలని, ఓటర్లను ప్రభావితం చేసే వాటిపై నిఘా పెట్టాలని హిందూపురం పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుల జనరల్ అబ్జర్వర్లు వి. అన్బుకుమార స్పష్టం చేశారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం సమయంలో ఎన్నికల సాధారణ , వ్యయ, పోలీసు పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి పి అరుణ్ బాబు ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులతో విస్తృత స్థాయిలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ దీపక్ రామచంద్ర తివారి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రిథం బజ్జ వి నాయక్, అమితా కుమార్, పోలీస్ అబ్జర్వర్ ఇమ్న లెన్స్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎస్పీ మాధవరెడ్డి, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ తదితరులు పాల్గొన్నారు. తొలుత కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి అరుణ్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియ లో భాగంగా జిల్లాలో చేపట్టిన ప్రణాళిక వివిధ బృందాలు నిర్వహిస్తున్న విధులు పై సమగ్ర సమాచారం అందచేశారు. హిందూపురం మండల పరిధిలోని మల్గూర్ లో ఉన్న బిట్ కళాశాల నందు మడకశిర, హిందూపురం, పెనుగొండ, కదిరి అసెంబ్లీ నియోజకవర్గాలకు కౌంటింగ్ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గం అనంతపు పట్టణంలోని ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలో రిసెప్షన్ సెంటర్ నిర్వహించడం జరుగుతుంది. కౌంటింగ్ ప్రక్రియ జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారుమే నెల మూడో తేదీ నుంచి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలిపారు, ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 15 సమీకృత శాఖల ద్వారా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్, రెవిన్యూ, రవాణా, అటవీ, సెబ్, ఎక్సైజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో సమ్మిళితం చేసి ఏకీకృత శాఖల ఉద్యోగులు నియమించి నట్లు తెలిపారు. తనిఖీలు, సీజ్ చెసే విధానం వీడియో రికార్డింగ్ చెయ్యడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వోలు, పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం వెంకట శివ సాయి రెడ్డి, రాప్తాడు వసంత బాబు, మడకశిర గౌరీ శంకర్, ఎల్ డి ఎం రమణ కుమార్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇండియా కూటమి గెలుపుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

**– సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి సీ. జాఫర్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశాన్ని రంక్షించేది లౌకిక పార్టీలతో ఏర్పాటైన ఇండియా కూటమేనని అనంతపురం అర్బన్ సిపిఐ అభ్యర్థి సి. జాఫర్ పేర్కొన్నారు.ఆదివారం ఆయన సిపిఐ, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నగరంలోని పలు చర్చిలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లతో ఆయన మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం మైనారిటీ వర్గాలపై చేస్తున్న దాడులకు స్వస్థి పలకాలంటే ఇండియా కూటమిని బలపరిచాలని జాఫర్ ఓటర్లను అభ్యర్థించారు. నగర ప్రధాన వీధులలో కూడా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రమణయ్య, ఎన్, శ్రీరాములు, సంతోష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లిపిరా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నాయకులు సామ్యూల్ పవన్ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు గాదిలింగ రజాక్ మునాఫ్ నాగప్ప కాజా హుస్సేన్ నాయకులు హాజీవలి, ఎస్ఎఫ్, వైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైసీపీ శ్రేణులు

**– భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలోకి చేరిన పలువురు..**



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండల కేంద్రంలో వైయ స్సార్సీపి అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తమ్ముడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆది వారం బుక్కపట్నం మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు బండ గురప్ప కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఎన్నికల ప్రచారంలో భాగంగా రిటైర్డ్ డిఈ రాచంరెడ్డి భాస్కర్ రెడ్డి ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మండల కన్వీనర్ గో సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి లతా గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అదేవిధంగా రిటైర్డ్ డిఈ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ నుండి వైసీపీలోకి తీర్థం పుచ్చుకున్నారు. వారు మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని పుట్టపర్తి నియోజకవర్గంలో దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని ఘనవిజయం సాధించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు పుష్పగుచ్ఛంతో స్వాగతం..



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : కోడుమూరు నియోజకవర్గం గూడూరు మండల కేంద్రంలోని ప్రజాగళం సభ, రోడ్ షో కార్యక్రమంకు ఆదివారం విచ్చేసిన చంద్ర బాబుకి హెలిప్యాడ్ దగ్గర ఘనస్వాగతం పలికిన టీడీపీ నాయకులు జోనల్ 5 ఇంచార్జ్ ప్రభాకర్ చౌదరి, ఎంపీ సంజయ్ కుమార్, కోడుమూరు పరిశీలకుడు కాటప్పగారి రామలింగారెడ్డి , విష్ణు వర్ధన్ రెడ్డి, ఉమ్మడి టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి తదితరులు ఉన్నారు.

# ఘనంగా వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక జన్మదిన వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్:-స్థానిక నియోజక వర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టి యన్ దీపికా జన్మ దినవేడుకలు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు మధ్య ఆదివారం నాడు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో దీపికకు 6 వ వార్డు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్లికా బాను, లేపాక్షి వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి తదితరులు పుట్టిన రోజు శుభాకాం క్షలు తెలిపి పుష్ప గుచ్ఛం అందించారు. అదేవిధంగా బహుమతులను అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ కేకు ,మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమం లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తది తరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయండి : సిఐటియు



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లాలో మేడేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886 సంవత్సం అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పనిదినం కోసం పెద్దఎత్తున పోరాటం చేసి 8గంటల పనిదినం సాధించిన రోజే మేడే అన్నారు. 138 సంవత్సరాలుగా సాధించుకున్న హక్కులు ఈ పది సంవత్సరాలలో కనుమరుగయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని చెప్పారు. కార్మికులు ఐక్యం కావాలని పిలుపు నిచ్చారు. కష్టాలు, బాధలు, వేతన సమస్య, కనీస వేతనం సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ కార్మికులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. దుకాణాల్లో 12 నుంచి 15 గంటలు పని చేస్తున్నారన్నా గత, ప్రస్తుత పాలకులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ ఎన్నికల కాలంలో మేడేని పెద్దఎత్తున నిర్వహించాలని సిఐటియు పిలుపు నిస్తుందన్నారు. మండల, పట్టణ ప్రాంతాలలో రంగాల, సంఘాల నాయకులు పాల్గొనాలని మే డే ను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ ఎన్నికల యుద్ధం వైఎస్ఆర్సిపికి, టిడిపి, జనసేనకీ మధ్య కాదు. భారత జనతా పార్టీకి %జ/౦% ప్రజలకూ మధ్య జరిగే యుద్ధం మని. గత పదేళ్లుగా ఈ రాష్ట్రాన్ని పాలించిన ఈ పార్టీలు విభజన చట్టం లోని హామీలను అమలు చేయించుకోడానికి విశాఖ ఉక్కు ప్రైవేటు పరం కా కాకుండా ఆపడానికి నిరుద్యోగుల సమస్యలు కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఏనాడూ నిలదీయలేదన్నారు. జిల్లాలో కార్మికుల ఓట్లు కోసం పాలకులు ప్రాకులాడుతున్నారని, ఏనాడు కార్మికు హక్కులు, వారి సమస్యలు పట్టించుకొని వారికి ఓటు అనే ఆయుధంతో సరైన గుణపాఠం చెప్పాలన్నారు.మేడే స్ఫూర్తితో సిఐటియు ముందుకు వెళు తుందన్నారు. మే ఒకటవ తేదీ మేడే సం దర్భంగా నగరంలో ఉదయం 10 గంటలకు ర్యాలీ ప్రారంభ మవుతుందని గణేష్ సర్కిల్ నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు నిర్వహించడం అక్కడే సభ కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. మేడే వేడుకులకు ఎన్నికల కమిషన్ అనుమంతిని తీసుకోవడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు రామకృష్ణ బ్యాళ్ల అంజి ఆఫీస్ బేరర్ సిద్ధూ పాల్గొన్నారు.

# డాక్టర్ కె ఎస్ ఏ ఆర్ గఫూర్ హాస్పిటల్స్ , గఫూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆధ్వర్యంలో ఉచిత ఖత్నా

**– గఫూర్ కాలనీలో దాదాపు 300 మందికి ఉచితంగా ఈ కార్యక్రమం చేపడుతున్నాం డాక్టర్ అబ్దుల్ రజాక్ గఫూర్**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని గఫూర్ కాలనీలో డాక్టర్ అబ్దుల్ రజాక్ గఫూర్ స్వగృహం నందు ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కె.వి మధుసూదన్ జనరల్ సర్జన్, గవర్నమెంట్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత 45 సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమం డాక్టర్ అబ్దుల్ రజాక్ గఫూర్ నిర్వహించడం చాలా అభినందనీయమని, సమాజానికి సామాజిక సేవలు చేయడం చాలా గొప్ప విషయమని అలాగే ఫ్రీ మెడికల్ క్యాంపులు, ఉచిత ఖత్నా , గఫూర్ హాస్పిటల్స్ , గఫూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్స్ సైన్స్ ద్వారా పేదలకు తక్కువ ఫీజులతో వైద్యం మరియు యువతకు ఉపాధి కల్పిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా డాక్టర్ అబ్దుల్ రజాక్ గఫూర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి పిలిచిన వెంటనే విచ్చేసిన ముఖ్య అతిథిని ధన్యవాదాలు తెలుపుతూ.. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఇప్పటికే దాదాపు 65 వేల మందికి ఉచిత ఖత్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ,ఖత్నా చేయించుకున్న వారి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు వివరించారు. దీనికి పెద్ద ఎత్తున అనంతపురం జిల్లా రాయదుర్గం కళ్యాణదుర్గం తాడిపత్రి వివిధ ప్రాంతాల నుంచి పిల్లలు రావడం జరిగింది ఈ కార్యక్రమంలో సద్దాం ఆఫీజ్ ,ఫారూఖ్, జిలాన్ రాజా, మహబూబ్ బాషా ,షాహుల్, షబ్బీర్ మల్లీ ,తదితరులు పాల్గొన్నారు.

# పసుపుమయంగా మారిన పాత బత్తలపల్లి పంచాయతీ

**-ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఎన్నికల ప్రచారం తో జనసంద్రంగా మారిన గ్రామాలు**

**- పుట్టపర్తి వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సొంత గ్రామంలో 33కుటుంబాలు టీడీపీలోకి చేరిక**



నల్లమాడ, మేజర్ న్యూస్ : వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సొంత గ్రామంలో టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి మద్దతు పలుకుతూ ప్రజలు నీరాజనాలు పలకడంతో పాటు టీడీ పీకి మద్దతుగా నిలిచారు. పూల వర్షం కురి పిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. పల్లె సింధూరరెడ్డి రాకతో పంచాయతీలోని అన్ని గ్రామాలు జనసంద్రంగా మారాయి. ఆదివారం వైసీపీ ఎమ్మె ల్యే శ్రీధర్ రెడ్డి సొంత పంచాయతీ పాత బత్తలపల్లి పంచా యతీలో పల్లె సింధూర రెడ్డితోపాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం లో భూ దందాలు సంస్కృతి తీసుకొచ్చిన వైసీపీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని చిత్తుగా ఓడించాలని టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సొంత పంచాయతీలోని నల్లమాడ మండలం పాత బత్తల పల్లి పంచాయతీలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. పల్లె సింధూర కు మద్దతు పలికి ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని పంచాయతీలో వైసీపీ నుంచి సుమారు 33 కుటుంబాలకు పైగా టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమ క్షంలో టిడిపి కండువా కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘు నాథరెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తిని ప్రశాంతంగా ఉంచడమే పల్లె కుటుం బ ఆశయం అన్నారు. మళ్లీ నియోజకవర్గానికి పూర్వ వైభవం తీసుకు రావాలంటే టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరారు. వైసిపి నుంచి టీడీపీలోకి చేరిన వారిలోబడా రాజారెడ్డి ,బాలే శ్రీనివాస్ రెడ్డి, మాధ వరెడ్డి తోలేటి రామ చంద్రా రెడ్డి, వేమారెడ్డి మద్దిలేటి, సుదర్శన్ రెడ్డి ,గంగరాజు ,నరసింహులు, ప్రభాకర్, నరసింహులు,అదినారాయన రెడ్డి , రాగాని పల్లి మేకల రామ చంద్ర,మెకానిక్ అది, చాకల నరసింహు లు, సీకివారిపల్లి నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, జ్యోతి, ప్రసాద్, రాము, లక్ష్మీనారాయణ, చెరువు వాండ్లపల్లి చెందిన రామంజి, బొగ్గలపల్లి చెందిన వినోద్, బాలకృష్ణ, మల్లేష్, రమణ తో పాటు పలువురు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జన సేన, బీజేపీ నాయకులు, కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.







# తాడిపత్రి సిద్ధం సభ


















## వసుంధర దేవికి అడుగడుగునా నీరాజనం పలికిన ప్రజలు



హిందూపురం మేజర్ న్యూస్:-పట్టణంలోని పలు వార్డులలో ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం ఒకటి రెండు వార్డులలో పర్యటించి ఎన్నికల్లో బాలకృష్ణను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు పుర వీధులలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు పూలగుచ్చలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలని తెలిపారు. వాణిజ్య కేంద్రమైన హిందూపురం పట్టణం అభివృద్ధితోపాటు వ్యాపారస్తులకు ఉద్యోగులకు ప్రజలకు స్వేచ్ఛ ఉండాలని అటువంటి స్వేచ్ఛ తెలుగుదేశం పార్టీ తోనే జరుగుతుందని వైసిపి అరాచకాలు కుతంత్రాలను పార్ద్రోలాలని ఈ సందర్భంగా తెలిపారు. సాయంత్రం ఆరో వార్డు ధర్మపురం లో ప్రచారం నిర్వహించారు వార్డు లో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకొని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే అత్యంత సుందరంగా హిందూపురం పట్టణాన్ని తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. మహిళలు మర్యాదపూర్వకంగా పలకరించి తెలుగుదేశం పార్టీని గెలిపించి కంచుకోటను నిలబెడతామని ప్రజలు తెలిపారనీ ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపికకు జన్మదిన శుభాకాంక్షలు..



లేపాక్షి మేజర్ న్యూస్: వైసీపీ హిందూపురము ఎమ్మెల్యే అభ్యర్థి దీపికా వేణు పుట్టినరోజు సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు లేపాక్షి మండల వైఎస్సార్సీపీ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాలని అందజేసి, శాలువాలతో పూలహారాలతో ఆమెను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి అభిమానం చూస్తుంటే కచ్చితంగా హిందూపురంలో వైసీపీ జెండా ఎగరవేస్తామనే నమ్మకం ఏర్పడిందని ఆనందం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో లేపాక్షి సర్పంచ్ ల సంఘము అధ్యక్షులు, పులమతి సర్పంచ్ అశ్వర్థనారాయణ , నాయకులు జెకె ప్రభాకర్ స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌ను కలిసిన బీసీ రమేష్ గౌడ్

### - బీసీలకు పెద్దపీటు వేసిన సీఎం జగన్ - వైసీపీ బీసీ సెల్ రాయలసీమ కోఆర్డినేటర్ బీసీ రమేష్ గౌడ్



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావంలో భాగంగా చేపడుతున్న యాత్రను తాడిపత్రి నియోజకవర్గం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ రమేష్ గౌడ్ సీఎం జగన్మోహన్ రెడ్డిని అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకర్ నారాయణ, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో కలిశారు. అనంతరం సీఎం జగన్ మోహన్ రెడ్డి బీసీ రమేష్ గౌడ్ తో మాట్లాడుతూ.. బీసీలందరూ ఏకతాటిపై ఉండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బీసీలందరూ తెలియజేసే విధంగా కృషి చేయాలని బీసీ రమేష్ గౌడ్ కు ఆదేశించారు. రాష్ట్రంలో బీసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని వైసీపీ బీసీ సెల్ రాయలసీమ కోఆర్డినేటర్ బీసీ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. పేదవాడు వైసీపీ పార్టీ మన పార్టీ అని భావించే ప్రజలు బ్రహ్మరథం రథం పడుతున్నారని, మన బ్రతుకులో స్పష్టమైన మార్పు కనబడుతుంది కాబట్టే ప్రజలందరూ జగనన్నకు మద్దతుగా నిలిచారన్నారు. రాష్ట్రంలో బీసీలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుందన్నారు. బీసీల అభివృద్ధి సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని తెలియజేశారు. 2024 ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసుకుంటే సంక్షేమ పథకాలు ఇలాగే సాగుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీలందరూ మూడు రంగుల వైసీపీ జెండాను ఎగరవేసేందుకు సిద్ధంగా ఉండాలని బీసీ రమేష్ గౌడ్ కోరారు.

## ఎన్నికల్లో టిడిపికి మద్దతు



నల్లమాడ, మేజర్ న్యూస్ : టిడిపి పార్టీతోనే గిరి జనులు అభివృద్ధి సాధ్యమని గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బి రాంప్రసాద్ నాయక్ పేర్కొన్నారు. ఆది వారం మండలంలో పర్యటించి విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా బి రాంప్రసాద్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గిరిజనుల ఓటు బ్యాంకు గెలుపొంది, గిరిజ నులకు సంబంధించిన 25 పథకాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసేసిందని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు బి రాంప్రసాద్ నాయక్ పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఇప్ప టికైనా గిరిజన ఒక తాటి మీద వచ్చి టిడిపి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకొని టిడిపి జనసేన బిజెపి ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే, ఎంపీ లకు సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు.